


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 13 మే 2025

పేజీలు - 10




# ప్చ్.. మళ్లీ నిరాశే!

## జిల్లాకు దక్కని నామినేటెడ్ పదవులు

అధిష్టానం మొండిచేయి.. దృష్టిపెట్టని అధినేత

టీడీపీ నేతల్లో రగులుతున్న అసంతృప్తి

రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పోస్టులకు అర్హులు లేరా?

అంతర్గతంగా నలిగిపోతున్న సీనియర్ నాయకులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

రాష్ట్ర వ్యాప్తంగా నామినేటెడ్ పోస్టుల భర్తీ సందడి కనిపిస్తోంది. ప్రభుత్వం గత రాత్రి నామినేటెడ్ పదవుల జాబితా విడుదల చేసింది. 22 కార్పోరేషన్లకు చైర్మన్లను నియమించింది. ఇందులో టీడీపీకి 16, జనసేనకు 3, బీజేపీకి 1, అమరావతి ప్రాంతం నుంచి ఇరువురికి అవకాశం కల్పించారు. దాదాపు అన్ని జిల్లాలకు పదవులు దక్కాయి. అయితే కడప జిల్లా నేతలకు మాత్రం తీవ్ర నిరాశే మిగిలింది. ఒక్క పోస్టు దక్కలేదు. అధిష్టానం పూర్తి మొండిచేయి చూపింది. అర్హులైన, సమర్థులైన నేతలు ఉన్నా ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ మాత్రం జిల్లా వైపు దృష్టిసారించలేదని స్పష్టంగా తెలుస్తోంది. దీంతో జిల్లా నేతల్లో అసంతృప్తి రగులుతోంది. నిరాశ..నిస్పృహలు అలుముకుంటున్నాయి. పార్టీ కోసం కష్టించిన నేతలకు సరైన గుర్తింపు లభించడం లేదనే వాదనలు బలపడుతున్నాయి.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై వచ్చే నెలతో ఏడాదిలోకి అడుగు పెడుతోంది. మరోవైపు పార్టీ పండుగ మహానాడు నిర్వహించుకునేందుకు టీడీపీ అధిష్టానం భారీ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో నామినేటెడ్ మిగతా 2పేజీలో

## ఆధార్ కేంద్రాల వద్దకు ప్రదక్షిణలు చేస్తున్న ప్రజలు
వార్త ..4 పేజీలో

## అంగరంగ వైభవంగా... అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణం
వార్త ..4 పేజీలో

## వైభవోపేతంగా మొలకల పూర్ణిమ తిరుణాల
వార్త ..4 పేజీలో

### ఈఆర్అండ్‌బి భవనం అభివృద్ధికి
# మోక్షం ఎప్పుడు...?

గత కొన్ని సంవత్సరాలుగా నిర్మానుషంగా మారిన ఆర్ అండ్ బి భవనం

గతంలో ఒక వెలుగు వెలిగిన ఆర్ అండ్ బి ఇప్పుడు మరి అధ్వానం

ప్రస్తుతం ఉన్న కంప చెట్లు పిచ్చి మొక్కలతో మారిన ఆర్ అండ్ బి భవనం



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల కేంద్రమైన ఎర్రగుంట్ల పట్టణంలో ఉన్న ఆర్ అండ్ బి భవనము చాలా అధ్వానంగా మారింది. ఈ భవనం అభివృద్ధికి మోక్షం ఎప్పుడు అని పలువురు అభిప్రాయపడుతున్నారు. గత మూడు సంవత్సరాల నుంచి ఈ ఆర్ అండ్ బి భవనం వినియోగంలో లేదు. దీంతో ఆ భవనం చుట్టూ ఉన్న ఆవరణంలో పెద్దపెద్ద కంపచెట్లు పిచ్చి మొక్కలు పెరిగి చాలా అధ్వానంగా తయారైంది. ఒకప్పుడు ఈ భవనం ఎర్రగుంట్ల మండలానికి ప్రముఖులకు ఆతీతమిచ్చే విధముగా ...మిగతా 2పేజీలో

### అర్జీదారులకు నాణ్యమైన
# పరిష్కారం

అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి ...మిగతా 2పేజీలో

### వేతనదారుల ...
# అవస్థలు

కూలీలకు వసతులు కరువు - కొన ఊపిరితో ఉపాధి హామీ

40 డిగ్రీలకుపైగా పెరిగిన ఉష్ణోగ్రతలు-అనారోగ్యం పాలవుతున్న వేతనదారులు

వేసవిలో అదనపు వేతనాల అభ్యర్థన - పథకం అమలు తీరుపై విమర్శల వెల్లువ



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** భానుడు భగ్గుమంటున్నాడు జిల్లావ్యాప్తంగా ఎండ తీవ్రత, వడగాల్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటేసింది. వేసవివేళ.. కనీస సౌకర్యాలు లేక ఉపాధిహామీ వేతనదారులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత 40 డిగ్రీలకుపైగా పెరగడంతో ...మిగతా 2పేజీలో

## ఈఆర్అండ్బి భవనం అభివృద్ధికి మోక్షం ఎప్పుడు...?

(మొదటి పేజీ తరువాయి)



వెలిగింది. ప్రస్తుతం నిర్మానుషంగా మారింది. ఈ భవనం చుట్టూ చాలా ఖాళీ ప్రదేశం ఉంది ఆ ప్రదేశమంత కంప చెట్లతో చెత్తతో నిండిపోయింది. ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో చాలా వరకు రహదారులన్నీ జాతీయ రహదారులుగా మారినవి. దీనితో రోడ్లు భవన నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆర్ అండ్ బి భవనం అభివృద్ధిని పట్టించుకోకుండా పక్కన పెట్టేసినట్లుంది. ఈ భవనం అంతా శిథిలావస్థకు చేరే విధంగా ఉంది. ఒకప్పుడు ఎర్రగుంట్ల మండలంలో ఉన్న అన్ని రహదారులు ఆర్ అండ్ బి కింద ఉండడంతో ఇక్కడ కార్యాలయంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్తో పాటు సిబ్బంది ఇక్కడ పనిచేసేవారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా శాఖ అధికారులు స్పందించి ఈ భవనం వివిధ ప్రభుత్వ శాఖలకు వినియోగించుకోవలసినదిగా పలువురు కోరుతున్నారు. ముందుగా భవనమును అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని పలువురు మేధావులు కోరుతున్నారు. ఈ భవనంనకు పూర్వ వైభవం తీసుకురావాలని పలువురు అఖిలపక్ష నేతలు కూడా కోరుతున్నారు. ఒకప్పుడు మంత్రులు ఎమ్మెల్యేలు ఈ భవనం నుండే విశ్రాంతి తీసుకునేవారు ప్రస్తుతం ఈ భవన పరిస్థితి చూస్తే చాలా అధ్వానంగా ఉంది.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తులపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని పరిశీలిస్తే చింతకొమ్మదిన్నె మండలం నాగిరెడ్డి పల్లెకు చెందిన కె. వెంకటలక్షుమ్మ తన ఇంటి ముందు సిసి రోడ్డు వేయవలసిందిగా, అలాగే తన పొలం వద్ద కరెంట్ పోలు, ట్రాన్స్ఫార్మర్ ఇవ్వాలని అభ్యర్తించారు. కడప మండలం, మామిల్లపల్లి కు చెందిన ఉరవకొండ ప్రమీల రాణి ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ నందు అడ్మిషన్ సీట్ కొరకు విన్నవించారు. కడప గాంధీ నగర్ కు చెందిన ఎం. గంగా దేవి పులివెందుల టౌన్ లోని ఎస్టీ బాయ్స్ హాస్టల్ ను నైట్ షెల్టర్ గా నిర్వహించే కినుటకు అనుమతి కొరకు అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఎస్డీసీలు శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రతనాల స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా కుంకుమార్చన



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** వైశాఖ పౌర్ణమి సందర్భంగా సోమవారం స్థానిక పాత మార్కెట్ లోని లలితా దేవి రతనాల వెంకటేశ్వర స్వామి వారి (అన్నా చెల్లెలు) ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో మూలవిరాట్టులైన లలితా దేవి, రతనాల వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక గోక్షీర పంచామృత అభిషేకాలు విశేష పూజలు, పుష్పాలంకరణ, మహా మంగళ హారతి, మహా నివేదనం నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత రతనాల వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తికి పూజలు నిర్వహించి మహిళలచే కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఫ్చ్.. మళ్లీ నిరాశే!

(మొదటి పేజీ తరువాయి)

పోస్టుల భర్తీ త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భావిస్తున్నారు. ఇప్పటికే పలు స్థానాలను భర్తీ చేసిన కూటమి ప్రభుత్వం తాజాగా ఆదివారం మరికొన్ని పదవులను భర్తీ చేసింది. 22 కార్పోరేషన్లకు చైర్మన్లను నియమించింది. అన్ని జిల్లాలకు, సామాజిక వర్గాలకు, మిత్ర ధర్మం పాటించి పదవులు కట్టబెట్టినట్లు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఇందులో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) చైర్మన్గా మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు (టీడీపీ), ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్గా ఆలపాటి సురేశ్ (అమరావతి జేఏసీ)ని నియమించింది. ఏపీ మహిళా కమిషన్ ఛైర్పర్సన్గా రాయపాటి శైలజ (అమరావతి జేఏసీ)ని ఎంపిక చేసింది. ఇందులో అన్ని జిల్లాలకు ఏదోక పదవి వరించింది. అయితే కడప జిల్లా నేతలకు మరోసారి చుక్కెదురైంది. అధిష్టానం మొండిచేయి చూపింది. జిల్లా ప్రస్తావనే లేదు. జిల్లాను పూర్తిగా విస్మరించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అయితే నామినేటెడ్ పోస్టులపై జిల్లా నేతలు మొదటి నుంచి భారీ ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటి వరకు ప్రకటించిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పోస్టులలో కడప జిల్లాకు గుర్తింపు లభించలేదు. జిల్లాలోని ముఖ్యమైన నేతలకు ఎవరికి పదవులు దక్కలేదు. అయినా ఆశ చావక ప్రతి జాబితా కోసం ఎదురుచూడటం జిల్లా నేతలకు అలవాటుగా మారింది. జిల్లా కేంద్రమైన కడపలో పార్టీకి వీరవిధేయతగా పని చేస్తున్న సీనియర్ టీడీపీ నేతలు బి.హరిప్రసాద్, ఎస్.గోవర్ధన్రెడ్డితో పాటు అమీర్బాబు మరికొంత మంది నేతలున్నారు. ప్రొద్దుటూరు నియోజక వర్గంలో విద్యాసంస్థల అధినేత వియస్.ముక్తియార్, డాక్టర్ ప్రవీణ్కుమార్ రెడ్డి, టీడీపీ మాజీ జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్నాయుడు సోదరుడు సీఎం సురేష్నాయుడు, ఈవీ సుధాకర్రెడ్డి, అదేవిధంగా జమ్మలమడుగు టిక్కెట్ను పొత్తు ధర్మంలో త్యాగం చేసిన టీడీపీ నియోజక వర్గ ఇంఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, టీడీపీ నాయకుడు జంబాపురం రమణారెడ్డి, పులివెందులలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, పేర్ల పార్థసారధి రెడ్డి, ప్రభాకర్రెడ్డి, బద్వేల్ నియోజక వర్గం నుంచి టీడీపీ నియోజక వర్గ ఇంఛార్జి రితేష్రెడ్డి, మహిళా నేత ఝాన్సీ వంటి నేతలందరూ రాష్ట్రస్థాయి పదవులు ఆశిస్తున్నారు. పలు సందర్భాల్లో అధినేతకు విన్నవించుకున్నారు. కానీ ఫలితం లేకపోయింది. ఇప్పటికే మూడు నాలుగు జాబితాలు వెలువడినా జిల్లాకు సంబంధించిన ఏ ఒక్క నేతకు కూడా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవి దక్కలేదు. కడప జిల్లాను పూర్తిగా విస్మరించినట్లు తెలుస్తోంది. దీంతో జిల్లా నేతల్లో అంతర్గత అసంతృప్తి రగులుతోంది. పార్టీ కష్టకాలంలో వెన్నంటి నిలిచిన నేతలను, క్రమశిక్షణతో పార్టీ కోసమే కష్టపడిన నేతలకు కూడా అధిష్టానం సరైన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందరం సమిష్టిగా పని చేయడంతోనే గత ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు కూటమి సాధించిందని వారు ఈసందర్భంగా గుర్తు చేస్తున్నారు. మంత్రి వర్గ విస్తరణ మొదలు.. నేటి నామినేటెడ్ పోస్టుల పదవుల నియామకం వరకు కడప జిల్లాకు తీరని అన్యాయం జరిగిందనే వాదన లేకపోలేదు. అయితే ఈ విషయాన్ని అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళే నాథుడే కరువయ్యాడు. జిల్లా నేతలను ఏకతాటిపైకి తెచ్చే నాయకత్వం జిల్లాలో లేదు. జిల్లా ఇంఛార్జి మంత్రి సవితకు మొరపెట్టుకుందామనుకుంటే ఆమె జిల్లా వైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో కీలక నేతలు సైతం పార్టీ విషయాలు ఎవరితో చెప్పుకోలేక నలిగిపోతున్నారు. త్వరలో కడప వేదికగా టీడీపీ మహానాడు జరగబోతోంది. ఈ సమయంలో పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురికావడం మంచిది కాదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# వేతనదారుల అవస్థలు

(మొదటి పేజీ తరువాయి)

కొంతమంది వడదెబ్బకు గురై అనారోగ్యంపాలవుతున్నారు. పనులు చేసే చోట్ల టెంట్లు కానీ, తాగునీటి సదుపాయం కానీ లేదని వాపోతున్నారు. కుప్పకూలి పడిపోయినా.. ప్రాథమిక వైద్యం అందించేందుకు ప్రథమ చికిత్స కిట్లు లేవని పేర్కొంటున్నారు. చట్టం ప్రకారం వేసవిలో ఉపాధి కూలీలకు పని చేసే చోట కనీస వసతులు కల్పించాలి. ఈ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. ఎండలో పనులు చేసేవారు కాసేపు సేద తీరడానికి టెంట్లు ఏర్పాటుచేయాలి. కూలీలకు మజ్జిగ, మంచినీరు అందించాలి. కానీ ఇవేవీ లేవు. గత కొద్ది రోజులుగా చర్యలు తీసుకోవడంలేదు. పనులు చేసే ప్రాంతంలో పసిపిల్లల సంరక్షణకు ఏర్పాట్లు, త్రాగునీటి వసతి, సేద తీరేందుకు నీడ కల్పించాలి. నివాసానికి 5. కి.మీ. పరిధిలో పని చూయించాలి. పని పూర్తయిన వారం రోజుల్లో కూలి చెల్లింపు జరగాలి. వాస్తవాలు మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. చెల్లింపుల్లో నెలల తరబడి అలస్యమైనా సందర్భాలెన్నో ఉన్నాయి. ఈ విపరీత జాప్యం వల్ల కూలీలకు ఈ పనుల పట్ల ఆసక్తి తగ్గిందని పరిశీలకులు అంటున్నారు. 15 రోజుల్లో పని చూయించని పక్షంలో భృతి చెల్లించిన దాఖలాలు అస్సలే లేవు. మరోవైపు ఈ పనుల నిర్వహణ, ఫలితాలపట్ల విమర్శలు కూడా ఉన్నాయి.

### ఇదీ పరిస్థితి

కడప జిల్లా మైలవరం మండలంలొ ఉపాధిహామీ పథకం కింద 6,000 జాబ్ కార్డులు ఉండగా 8500 మంది వేతన దారులు ఉన్నారు. ప్రస్తుతం 5,500 మంది వేతనదారులు పనులకు వెళ్తున్నారు. ఉదయం 6 గంటల నుంటే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో వేతనదారులు అవస్థలు పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసే చోట టెంట్లు ఏర్పాటు చేసేవారు. ప్రథమ చికిత్స కిట్లు కూడా అందుబాటులో ఉండేవి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వీటి ఊసే లేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా వీటి ఏర్పాటుపై దృష్టి సారించడం లేదని వేతనదారులు ఆవేదన చెందుతున్నారు. ప్రమాదాల సమయంలో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

### అదనపు వేతనం లేదు

గతంలో వేసవిలో ఉపాధి హామీ కూలీలకు అదనపు వేతనం ఇచ్చేవారు. వేసవిలో పనులు చేయడం కష్టమనే ఉద్దేశంతో మార్చిలో 20 శాతం, ఏప్రిల్, మే నెలలో 30శాతం అదనంగా డబ్బులు ఇచ్చేవారు. అలాగే పరికరాలకు సంబంధించి ఒక్కో వేతనదారుడికి రోజుకు తాగునీటి కోసం, గునపానికి రూ.10, తట్టకు రూ.3 చొప్పున చెల్లించేవారు. 20 మంది వేతనదారులు నెలకు రూ. 1000 చొప్పున మజ్జిగ కోసం డబ్బులు ఇచ్చేవారు. ప్రస్తుతం ఇవేవీ లేవని వేతనదారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి కనీస: సౌకర్యాలు కల్పించాలని, అదనపు వేతనాలు మంజూరు చేయాలని కోరుతున్నారు.

### మెడికల్ కిట్లు లేవు

ఉపాధి కూలీలకు అనారోగ్య సమస్యలు తలెత్తినా, వడదెబ్బ తగిలినా ఉపయోగించడానికి అధికారులు మెడికల్ కిట్లు ఇవ్వాలి. ఎండ తీవ్రత పెరుగుతున్నందు వల్ల అనేక మంది అస్వస్థతను గురై సొమ్మసిల్లిపడిపోతున్నారు. కానీ పని ప్రాంతాల్లో ప్రథమ చికిత్స కిట్లు కూడా లేవు.. కూలీలకు మజ్జిగ, మంచి నీరు ఏర్పాటు చేయ 'పోవడంతో కూలీలు ఇంటి నుంచే బాటిళ్లతో నీరు తీసుకెళున్నారు. ఆ నీరు అయిపోతె దాహంతో ఇబ్బందిపడాల్సి వస్తోందని వేతనదారులు వాపోతున్నారు.



అమలుకాని మార్గదర్శకాలు

ప్రపంచంలో అతిపెద్ద ప్రజా పనుల కార్యక్రమంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ చట్టం (ఎంజీఎన్ఆర్జిఏ) పేరొందింది. కరోనా విజృంభణ తరవాత పనులు లేక అల్లాడిపోయిన ఎందరో కూలీలకు అది జీవనాధారమైంది. గ్రామీణ పేదరికాన్ని రూపుమాపి, వలసలను అరికట్టేందుకు ఉద్దేశించిన మేలిమి పథకమిది. దేశాభివృద్ధికి అది ఎంతగానో ఉపయోగపడుతోందని అనేక అధ్యయనాలు రుజువు చేశాయి. కోట్లాది గ్రామీణ పేదలకు వెన్ను దన్నుగా నిలుస్తున్న ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 11 ప్రకారం పౌరులకు పని చేసే హక్కుకు అనుగుణంగా పనిని కూడా ప్రభుత్వం కల్పించాలి. పని కల్పనను చట్టబద్దం చేస్తూ 2005లో ఆనాటి యుపిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించింది. దీని ప్రకారం గ్రామీణ కూలికి ఏడాదికి 100 రోజులు పని కల్పించాలి. కనీస వేతన చట్టాన్ని అనుసరించిన కూలి రేటు చెల్లించాలి. కాని జిల్లాలో పథకం మార్గదర్శకాల అమలు ఎక్కడా కన్పించడంలేదు.

### వలసల నివారణే లక్ష్యం

గ్రామాల్లో కూలి దొరకక ఇల్లు వదిలిపెట్టి గ్రామీణులు నగరాలకు వలస వెళ్లవద్దనే. జరిగే పనుల ద్వారా పల్లెల అభివృద్ధి కూడా సాధ్యపడుతుందనే లక్ష్యంతో ఈ ప్రచారం కొనసాగుతోంది. పనుల ఎంపిక, నిధుల నిర్వహణ అధిక శాతం గ్రామ పంచాయతీల ద్వారానే జరుగుతుంది. ఉపాధి హామీలో పని చేయాలను కొనేవారు గుర్తింపు కార్డు తీసుకోవాలి. కార్డుదారు అడిగిన 15 రోజుల్లో పని కల్పించాలి. లేని పక్షంలో కాలానికి నిరుద్యోగ భృతి చెల్లించాలని చట్టంలో ఉంది. స్థానిక వృత్తులతో పాటు వ్యవసాయానికి అనుబంధంగా గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఆదాయ మార్గంగా, ఆపత్కాల బంధువుగా పని చేస్తోంది. 100 శాతం కేంద్ర నిధుల ద్వారానే ఈ పథకం దేశ వ్యాప్తంగా కొనసాగు తోంది. కాంట్రాక్టర్ లేకుండా, యంత్రాలు వాడకుండా గ్రామాల్లో నీటి సంరక్షణ, రహదారుల అభివృద్ధి లాంటి పనులు కేవలం శ్రమశక్తితో జరుగుతు న్నాయి. గ్రామీణ అభివృద్ధికి తోడ్పడే ప్రాథమిక అవసరాలను ఇది తీర్చుతుంధనవచ్చు. అయితే ఇవన్నీ అధికారుల అలసత్వం, పర్యవేక్షణ లోపాల ఫలితమే తప్ప ఇందులో కూలీల తప్పు ఏమీ లేదని చెప్పవచ్చు.

### పనికి రాకపోతే బతుకు లేదు

ఎండలు మండుతున్నా.. ఉపాధి పనులు చేయకపోతే నాకు బతుకు లేదు. మూడు రోజులుగా ఎండతోపాటు వేడిగాలులు విస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి నీడ సౌకర్యం కల్పించాలి. -**ఓబులేసు వేతనదారుడు, వద్దిరాల**

**కష్టంగా ఉంది :** గతంలో పనుల వద్ద వైద్యకి ట్లతోపాటు తాగునీరు, మజ్జిగ ఇచ్చేవారు. ప్రస్తుతం అటువంటి ఏమి లేవు. పనులు చేయాలంటే కష్టంగా ఉంది. నాగమ్మ వేతనదారురాలు,

# ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై అవగాహన



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండలం గురి జాల గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ వారి ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం ద్వారా నిర్వహించ బోయే ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ మీద గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా రైతులు, ఎస్ హెచ్ జి మహిళలతో సమావేశమై ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించడం జరిగింది. తరువాత ప్రకృతి వ్యవసాయ ఆదర్శ రైతులు అయిన వెంకట్రామి రెడ్డి, నరసింహారెడ్డి రెడ్డి లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి శ్రీనివాసులు, మోడల్ మేకర్ రమణ, రామకృష్ణ, గ్రామ వైసీపీ నాయకుడు కరుణాకర్ రెడ్డి టిడిపి నాయకుడు ఓబుల్ రెడ్డి,ఐసీఆర్ పి లు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు కలసి పాల్గొనడం జరిగింది.

# హజ్ యాత్రికుల ప్రయాణాల సౌకర్యాల గురించి చర్చ

### రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : కర్ణాటక స్టేట్ లోని బెంగళూరు లో ఉన్న హజ్ భవనంలో ఆంధ్ర నుండి హజ్ యాత్రకు వెళ్లానున్న ముస్లిం సోదరుల సదుపాయల విషయమై హజ్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఏపీ స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ హస్సన్ భాషాతో కలిసి సందర్శించిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా, కర్ణాటక మైనార్టీ వక్ బోర్డు మినిస్టర్ బి.జె జమీర్ హమీద్ ఖాన్, కర్ణాటక హజ్ కమిటీ చైర్మెన్ జుల్ఫీకర్ అహమ్మద్ ఖాన్, మెంబెర్ తన్వీర్ పీరా హాస్మీ, మౌలానా అబ్దుల్ రషీద్ ని ఏ.పి హజ్ కమిటీ చెర్మెన్ హోసన్ భాషా, డైరెక్టర్ మహబూబ్ భాషా వారి ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి హజ్ భవన్ యొక్క సంభాషణ హజ్‌కు వెళ్లానున్న యత్రికుల సౌకర్యల గురించి సంబాసించడం జరిగింది.

# ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళిక గ్రామ సభ



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** సురభి రైతు సేవ కేంద్రంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ సంబంధించి గ్రామ సభ పెట్టడం జరిగింది. ఈ గ్రామ సభకి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జి ప్రజా ప్రతినిధి తాళ్లపల్లి మహేశ్వర రెడ్డి పాల్గొని ప్రకృతి వ్యవసాయం ప్రస్తుతం చాలా అవసరం అందరు రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి, మోడల్స్ వేసి మంచి దిగుబడులు తీసుకోవాలని తెలియజేసారు. అలాగే మాస్టర్ ట్రైనర్ ప్రతాప్ గారు మాట్లాడుతూ మండలంలో ఉన్న మోడల్స్, పిఎండి ఎస్ ఏ గ్రేడ్, ఎటిఎం మోడల్స్ అన్ని వివరించారు. మండల వ్యవసాయ అధికారి నవంత్ బాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఖర్చులు, ఆదాయం బాగుంటుందని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ రైతులకు సన్మా నం చేసిపిఎండిఎస్ కిట్ ఇవ్వడం జరిగింది. ఈ మీటింగ్‌కి మండల ఉపాధ్యక్షుడు చంద్ర, ఉప సర్పంచ్ ఆంజనేయులు,ప్రజా ప్రతి నిధులు, ఎసిసిఎన్ఎఫ్ సిబ్బంది, విఏఏ, విఓఏ, ఎస్‌హెచ్‌సి మహిళలు, ఎన్‌ఎఫ్ఐలు ఐసిఆర్‌పిలు రైతులు పాల్గొన్నారు.

# పుత్తాను మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకోనీ హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహరెడ్డిని టీడీపీ నేతలతో హైదరాబాద్ వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసినట్లు టీడీపీ కమలాపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నూరు రామ్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్బంగా వారు పుత్తా నరసింహ రెడ్డి ఆరోగ్య పరిస్థితులు యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పుత్తాను కలిసిన వారిలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి టుంకూరు రామాంజనేయులు, నియోజకవర్గ అధ్యక్షులు పుల్లగూర శ్రీనివాసులు,కార్యదర్శి గణపతి, అంజి ఉన్నారు.

# నీటి సమస్యను తీర్చిన సర్పంచ్ యనమల సుధాకర్

### హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని ముస్లిం కోటలోని వీధిలో పైపు బ్లాక్ అయి ఆ వీధి ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ దృష్టికి రాగా వెంటనే స్పందించి ఆ కుటుంబాలకు నీటి సమస్య లేకుండా పరిష్కరించారు. పట్టణములో ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని సర్పంచి సుధాకర్ నాయుడు పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ రైతులకు సన్మానం చేసిన సిబ్బంది



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని బోనాల,మరియు అంకెవాని పల్లి గ్రామాలలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ గ్రామసభ కన్వర్జెన్స్ మీటింగ్ జరపడం అయినది. ఈ మీటింగునకు బోనాల గ్రామ ఎంపీటీసీ,నిరంజన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మీటింగులో పీఎం డిఎస్ వేసుకోవడం వల్ల కలిగే లాభాలు, ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యం క్షేమంగా ఉంటుంది, భూమి ఆరోగ్యంగా ఉంటుంది, ప్రకృతిని కలుషితం చేయకుండా ఉంటాం, పెట్టుబడులు తగ్గించుకుంటామని ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జ్ జయ నాయక్ రైతులకు తెలియజేశారు. డీ, ఎం, ఎం, టీ, యామిని లత, మాట్లాడుతూ రైతులు పీఎండిఎస్ వేసుకోవడం, ఏ, గ్రేడు, ఎటిఎం, మోడల్ వేసుకొని అధిక ఆదాయం పొందాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి మహిళ తమ ఇంటి వద్ద కూరగాయలు వేసుకొని రసాయన పురుగు మందులు లేని కూరగాయలతో వంటలు వండుకొని తినాలని తద్వారా కుటుంబమంతా ఆరోగ్యంతో పాటు వైద్య ఖర్చులు తగ్గించుకోవచ్చని బోనాల ఐ సి ర్ పి, పి వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ సావిత్రి,బోనాల మహిళా పోలీస్ మాధవి,అంగన్వాడి వర్కర్ అరుణ, ఆశా వర్కర్ పుష్ప, వివో ఏ ఎమ్మనూరు నేపా, పాల్గొని ఆదర్శ రైతులు పోచం రెడ్డి రామాంజనేయ రెడ్డి మరియు పెద్ద మల్లు శ్రీనివాసులు రెడ్డికి ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శ రైతులు గా ఉన్నందుకు దృశ్యాలువతో వారిని సన్మానించడం జరిగింది. అలాగే అంకెవాని పల్లెలో గ్రామ సర్పంచ్ మన్నేల హరి అధ్యక్షతన జరిగిన ప్రకృతి వ్యవసాయ రైతుల సన్మానం కార్యక్రమానికి హాజరై ప్రకృతి వ్యవసాయ ఆదర్శ రైతులు మల్లికార్జున రెడ్డి, హేమనాథ్ రెడ్డి లను సన్మానించడం జరిగింది. లింగాల మండలంలోని ఐ సి ఆర్ పిలు పి జయలక్ష్మి వి.జయలక్ష్మి, శశికళ, యశోద, చంద్రకళ, కాసింబి, వై ఆర్ ఎఫ్ జోసెఫ్, తదితరరైతులు మహిళలు పాల్గొన్నారు.

# దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్‌కు అశ్రు నివాళి



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** భారత్,పాక్ మధ్య జరుగుతున్న యుద్ధంలో దేశ సేవలో యుద్ధంలో వీర మరణం పొందిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరి ముఖ్యంగా మన రాయలసీమ బిడ్డ జవాన్ మురళీ నాయక్‌కు అశ్రునివాళి అర్పించిన జమ్మలమడుగు నియోజవర్గం భూపేష్ ఆర్మీ ఆధ్వర్యంలో మురళి నాయక్ ఘన నివాళులర్పించారు మహిళలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా భూపేష్ ఆర్మీ సభ్యులు మాట్లాడుతూ యుద్ధంలో వీర మరణం పొంది దేశంలో ఎంతోమందికి యువతకు ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తిగా జవాన్ మురళీ నాయక్ నిలిచారు అన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ తో యుద్ధం చేస్తున్న భారత సైనికులకు దేశం మొత్తం అండగా నిలవాలి అన్నారు. భవిష్యత్ లో ఉగ్రవాదం అనే పదం లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపేస్ ఆర్మీ రంగ, సుబ్బు, భూమిరెడ్డి శ్రీను, ఆర్టిపిపి మాజీ ఎంపిటిసి రమణయ్య ఆర్ ఐ రమేష్ నరేష్, నరసయ్య, కుమార్, శివ, భాస్కర్ రెడ్డి, చలపతి పొన్న చంద్ర పొన్న శివశంకరరావు యర్రగుంట్ల మండల బిజెపి నాయకులు విజయ్ కృష్ణ బాబు ఆర్టిపిపి ఉన్నతాధి కారులు ఎస్పీఎఫ్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఛాంపియన్ రైతులకు సన్మానాలు



**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలంలోని స్థానిక దుగ్గన్న గారిపల్లి గ్రామంలో ఖరీఫ్ పంటలు ప్రణాళిక లో భాగంగా అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ప్రభాకర్ రెడ్డి ఆద్వర్యం లో సోమవారం ఉదయం గ్రామ సంఘం మహిళా రైతుల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయం అమలు సూచనలు అవగాహన కల్పించడం, ప్రతి ఒక్క రైతు ఈ ఖరీఫ్ సీజన్లో పిఎండిఎస్ తో నవధాన్య సాగు చేయాలని మరియు ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలియజేయడం జరిగింది. అనంతరం వేముల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం లో కషాయాలు తయారీ, జీవన ఎరువులు తయారీ లో మహిళా రైతులు చురుకుగా పాల్గొనాలన్నారు. ప్రకృతి వ్యవసాయం లో ఛాంపియన్ రైతులు మహిళ సాధికార రైతులు ప్రకృతి వ్యవసాయం ఆదర్శ రైతులను గుర్తించి దుస్సాలువ, పూల మాల తో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు డ్వాక్రా సంఘ మహిళలు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరంగా ముందుకు తీసుకువెళ్లాలని, మహిళలు ఆదర్శంగా చేసుకొనిప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని,ఇంటి ఆవరణలో పెరటి తోటలు పెంచుకోని పురుగు మందులు వాడని కూరగాయలు పండించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, మెంటర్ ఉమాదేవి,యూనిట్ ఇంచార్జ్ అంజన్ రెడ్డి,రామ్మోహన్ నాయుడు, వెంకటేశ్వర్లు, మోడల్ మేకర్ శ్రీనివాసులు, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, క్లస్టర్ కోఆర్డినేటర్స్ నాగేశ్వరి, గ్రామ సమాఖ్య అసిస్టెంట్ గంగ సౌజన్య ఆదర్శ రైతులు ఆశ వర్కర్ డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం విషయమై ఇరువర్గాలు ఘర్షణ..! -ఒక వ్యక్తి మృతి

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎకోపల్లె గ్రామంలో పోతి కందుకూరి నారాయణకు ఆయన ఇంటి పక్కనే ఉన్న తలారి శివరామకృష్ణమ నాయుడు ఇంటి స్థలం విషయంపై ఘర్షణ పడగా ఒక వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం నారాయణ ఇంటి మధ్య ఉన్న రెండున్నర అడుగుల స్థల వివాదం గత కొంత కాలంగా ఇరువురు మధ్య జరుగుతూ ఉంది. ఈ రోజు ఉదయం సుమారు 10.45 నుండి 11.00 గంటల సమయంలో సర్వేయర్ స్థల కొలత కోసం వచ్చారు. ఈ సందర్భంగా పోతికి, శివరామకృష్ణమ నాయుడుకు మధ్య గొడవ ఏర్పడడంతో శివరామకృష్ణమ నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి హార్ట్ పేషెంట్ అయిన కందుకూరు నారాయణను గొంతు పట్టి గోడకు తోసి కింద పడవేయడంతో ఆయన శ్వాస తీసుకోలేక పడిపోయారు. ఆ వెంటనే ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలో గుండెపోటుతో అతను చనిపోయారు. గుండె జబ్బుతో బాధపడుతున్న వ్యక్తిపై ఉద్దేశపూర్వకంగా దాడి చేసి మృతికి కారణమైన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని కుమారుడు ఇచ్చిన పిర్యాదు మేరకు దువ్వూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

### జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్



కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి పాల్గొన్నారు.

# వెలిదండ్ల సమీపంలోని దేవరకోనలో వరదరాజుల స్వామి కళ్యాణం





లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలం వెలిదండ్ల గ్రామ సమీపంలోని దేవరకోన ఆలయం సోమవారం మొలకల పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీదేవి, శ్రీ భూదేవి, సమేత శ్రీ వరద రాజ స్వామికి గరుడాద్రి సోమశేఖర శర్మ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. ఈ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. స్వామివారికి పట్టు వస్త్రాలు స్వామి వారికి సమర్పించారు. అలాగే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయ నతో పాటు లింగాల ఎంపీపీ అలవలపాటి రమాదేవి దంపతులు మరియు లిం గాల మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీ పీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చారు. వారందరికీ గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని వినయంగా నిర్వహించి సేవాభావాన్ని చాటుకున్నారు. అలాగే వెలిదండ్ల గ్రామంలో మొలకల పున్నమి సందర్భంగా నాలుగు రోజులు ముందు వివిధ రకాల నవధాన్యాలు కుంపట్లలో పోసి నారు మొలిచేలా చేస్తారు. ఆనారును శ్రీ సీతారాముల దేవాలయంలో ఉంచుతారు. ఆ మొలకల కుంపట్లు సోమవారం సాయంత్రం 6 గంటల నుండి మహిళలు మొలక కుంపట్లను నెత్తిపై ఎత్తుకొని, బ్యాండ్ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఊరంతా తిరుగుతూ ఆ గ్రామంలోని దేవాలయాలలో ఒపో ఒక దేవాలయంలో ఒక కుంపటి పెట్టి టెంకాయలు కొట్టి వేడుకుంటారు. ఈ ఘట్టం భక్తి భావానికి నిదర్శనంగా నిలిచింది. ఇలా చేయడం వల్ల మొలక శాతం బాగా రావడం వల్ల ఆ గ్రామంలోని పంటలు బాగా పండుతాయి అని ఆ గ్రామ పెద్దల నమ్మకం అని వారు అన్నారు. వేలాది మంది భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చారు. వారందరికీ గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని వినయంగా నిర్వహించి సేవాభావాన్ని చాటుకున్నారు. అలాగే రేపు ఎనిమిది గంటల నుండి శ్రీ వరదరాజుల స్వామి ఆలయం వద్ద మంగళవారం ఉదయం 8-00 గంటల నుండి బండలాగు పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ బండ లాగు పోటీలకు చుట్టుపక్కల గ్రామస్తులు కాక వేరే జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటారని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ వచ్చి ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని గ్రామస్తులు కోరారు.

# ఆధార్ కేంద్రాల వద్దకు ప్రదక్షిణలు చేస్తున్న ప్రజలు

### ఏమీ పట్టనట్లు మౌనం వహిస్తున్న అధికారులు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని చెప్పడంతో ప్రజలు ఆధార్ కేంద్రాల వద్దకు వెళ్లి ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వేంపల్లెలోని ఒక గ్రామ సచివాలయంలో కూడ ఆధార్ సెంటర్లు పెట్టక లేదు. అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు మౌనం వహిస్తున్నారు. ఆధార్ క్యాంపులు పెట్టి చిన్న పిల్లలకు పేర్లు నమోదు చేసుకొనేందుకు, ఆధార్ కార్డుల్లో ఉన్న తప్పులను సరి చేసేందుకు అవకాశం ఉండడంతో ఆధార్ సేవల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. మే 5 నుండి విడతల వారిగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఎక్కువగా పెట్టి ఆధార్ కార్డు సమస్యలకు పరిష్కారం చూపుతామని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆధార్ కార్డు స్పెషల్ క్యాపులను అధికారులు ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కత్తులూరులోని సచివాలయంలో ఉన్న ఆధార్ కేంద్రం కూడ పని చేయక పోవడంతో వేంపల్లె గ్రామానికి చెందిన ప్రజలు పనులు విడిచు పెట్టుకొని ప్రతి రోజూ కత్తులూరుకు వెళ్లుతున్న అక్కడ ఆధార్ సేవలు అందడం లేదని ప్రజలు అంటున్నారు. స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేస్తారని పత్రికల్లో వచ్చినప్పటికి ఇంతవరకు మండలంలో ఒక్క చోట కూడా ఆధార్ స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేయలేదు. దీంతో ఎప్పుడు ఆధార్ స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఆధార్ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాల్లో కూడ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.




# వైభవోపేతంగా మొలకల పూర్ణిమ తిరుణాల





**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సుంకేసుల గ్రామం లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం మొలకల పూర్ణిమ తిరుణాల మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి వీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తర్వాతగా రెండు ఎద్దుల పండ్లకు పరుగు పందెం నిర్వహించారు రెండెద్దుల పరువు పందెం విభాగంలో మొదటి బహుమతి ఇరగం రెడ్డి లక్ష్మీ రెడ్డి రహమత్ ఖాన్ పల్లి, రెం డవ బహుమతి నీలం సుబ్బరాయుడు చెర్లోపల్లి, మూడో బహుమతి హరి ఖాదర్ ఖాన్ కొట్టాలు, నాలుగో బహుమతి కళ్యాణ్ రూకవారిపల్లి గార్ల వృషభ రాజములు గెలుపొందాయి. తదనంతరం న్యూ కేటగిరీ విభాగంలో వృషభ రాజములకు బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలు దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి రహమత్ ఖాన్ పల్లి లక్ష్మీరెడ్డి గార్ల వృషభాలు రెం డవ బహుమతి పుచ్చకాయల శేషాద్రి చౌదరి మద్దిరాల ప్రకాశం జిల్లా , మూ డవ బహుమతి గవిరెడ్డి కొండా సురేఖ పోతిరెడ్డిపల్లి , నాలుగవ బహుమతి వి. రామ్‌చరణ్ దువ్వూరు గార్లకు చెందిన వృషభరాజములు కైవసం చేసుకు న్నాయి. తిరుణాల సందర్భంగా అల్పాహార విందు ను దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి ఏర్పాటు చేశారు. పోటీలో గెలుపొందిన వృషభరాజ్యములకు బహుమతి ప్ర దాతలు, దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి బహుమతులను అందజేశారు. తిరుణాల ఆద్యంతము వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి , గజ్జల చెన్నకేశవరెడ్డి ,దుగ్గిరెడ్డి బసన్న గారిగారి వెంకటసుబ్బారెడ్డి, మూలే శ్రీనాథ్ రెడ్డి, దుగ్గిరెడ్డి లింగారి రామాంజనేయులు రెడ్డి, దుగ్గిరెడ్డి సిద్ధ గారి నాగేంద్రా రెడ్డి తదితరులు పర్యవేక్షించి విజయవంతం చేశారు.

# అంగరంగ వైభవంగా... అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణం

### లక్ష్మీ కంబగిరిస్వామికి ప్రత్యేక పూజలు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పౌర్ణమి సందర్భంగా కొర్రపాడు నల్ల వాగు వద్ద వెలిసి ఉన్న శ్రీ లక్ష్మీ కంబగిరి స్వామి ఆలయం వద్ద సోమవారం అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు స్వామి వారి అంశగా వేప రావి చెట్లకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణం కమనీయంగా సాగింది లక్ష్మీదేవి సిద్ది లక్ష్మి సమేత శ్రీ లక్ష్మి కంబగిరి స్వామికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దొంతు రెడ్డి కొండారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇక్కడకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే ఆ గ్రామ సమీపంలోని ధరణి సీతారామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిభక్తులకు అన్నదానం నిర్వహించారు.

# వైభవంగా రామాపురంలో నిత్య కళ్యాణమూర్తుల బ్రహ్మోత్సవాలు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** నిత్య కళ్యాణ దేవత మూర్తులుగా వెలుగుందుతున్న శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవ సేన సమేత ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు భాగంగా ఉదయం ప్రధాన దేవత మూర్తుల అభిషేకం, మన్యు సూక్తపారాయణం,నవగ్రహ హెూమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సా యంత్రం లలిత సహస్రనామావళి పారాయణం రుద్రహెూమం, మంత్ర పుష్పం, మహా మంగళహారతిలో ప్రధాన దేవతామూర్తులు భక్తులకు దర్శన మిచ్చారు. మధ్యాహ్నం ఆలయ నిర్వహకులు సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆలయం మాడ వీధులలో మోక్ష నారాయణుడు గజ వాహనంపై, వల్లి దేవసేన షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు శేష వాహనంపై విహరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. బ్రహ్మోత్సవాలు మూడో రోజు భాగంగా కమలాపురం మాజీ ఎమ్మెల్యే కడప జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి విచ్చేసి నిత్య కళ్యాణ దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభతో స్వాగతం పలికారు. అనంతరం రవీంద్రరెడ్డిని ప్రముఖ వేదపండితులు గణాపాటి వంశీ శర్మ స్వామి, వేద పండితులు ఆశీర్వచనం చేశారు..

# శుద్ధిజల సప్లై పైపు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ వాకముల నరసింహారెడ్డి



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ స్థానిక బద్వేల్ మున్సిపాలిటీకి తాగునీరు అందజేసే బ్రహ్మం సాగర్ శుద్ధిజల సప్లై పైపు డామేజ్ కావడంతో నీరు వృధాగా పోతున్నాయి విషయం తెలుసుకున్న కమిషనర్ నరసింహారెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అధికారులకు వెంటనే మరమ్మతులు నిర్వహించాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే పనులు జరుగుతుండగా ఈ డ్యామేజ్ జరిగినట్లు తెలిపారు బ్రహ్మసాగర్ నుండి నీరు సరఫరాను నిలిపివేసి మరమ్మత్తులు ఎందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించడంతో తెలిపారు.

## చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా సోమవారం స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషను సమీపంలోని శ్రీ పెద్దమ్మ, చిన్నమ్మ తల్లి దేవస్థానం వద్ద టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 400 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ఇతర దానాలలో స్వీకరించే వారికి కలగని సంతృప్తి ఒక అన్నదానంలో మాత్రమే కలుగుతుందని, అందుకే తాను అన్నదానాన్ని ఎంచుకున్నానని వివరించారు. ప్రతి శనివారం పట్టణంలోని కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండు, మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద, పౌర్ణమి సందర్భంగా టూటౌన్ పోలీసు స్టేషను సమీపంలోని చిన్నమ్మ పెద్దమ్మ దేవస్థానం వద్ద అన్నదాన కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఆయన వివరించారు.

# మంజూరైన హైస్కూల్‌ను కాపాడుకుందాం

## తెల్లపాడు గ్రామప్రజలు

కలసపాడు మేజర్ న్యూస్: పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మంజూరు కాబడిన హైస్కూల్‌ను మోడల్ ప్రైమరీ స్కూల్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎంఇవో ఎస్.మస్తాన్ వళి,ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, ఉపాధ్యాయుడు డి.పోలిరెడ్డిలు పేర్కొన్నారు. తెల్లపాడు గ్రామంలోని రామాలయం దగ్గర గ్రామ పెద్దలు, ఉద్యోగఉపాధ్యాయులు, యువకులు, విద్యావంతులు, తల్లిదండ్రులతో గ్రామసభ నిర్వహించడమైనది. ఈ సమావేశంలో పాల్గొన్న మస్తాన్ వళి,రమణారెడ్డి,పోలిరెడ్డి మాట్లాడుతూ మండలంలోనే కాక జిల్లాలో కూడా మారుమూల ప్రాంతమైన తెల్లపాడుకు హైస్కూల్ మంజూరుకావడం సంతోషించదగ్గ విషయమన్నారు. హైస్కూల్ విద్యకోసం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న కలసపాడుకు వెళ్లలేక చాలా మంది బాలికలు మధ్యలోనే చదువు మానేస్తూ, ఉన్నత విద్యకు దూరమవు తున్నారన్నారు. ఇపుడు బాలికలందరూ హైస్కూల్ విద్యను అభ్యసించే అవకాశం కలిగిందన్నారు. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. హైస్కూల్‌లో ప్రతి సబ్జక్టుకు ఒక ఉపాధ్యాయుడు, ఆదర్శప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటారన్నారు. విద్య కోసం, విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఉచిత బ్యాగు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, మంచి మెనూతో కూడిన ఉచిత మధ్యాహ్న భోజనం,తల్లికి వందనం,ఉచిత యూనిఫారం, బూట్లు లాంటి ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. జూన్ నెల నుండి మధ్యాహ్నభోజనంనకు సన్నబియ్యం సరఫరా చేస్తుందన్నారు.కావున తల్లిదండ్రులందరూ ఈ విషయాన్ని గమనించి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకే పంపాలన్నారు.అపుడు మాత్రమే తగినంతమంది విద్యార్థులతో హైస్కూలు నిలబడుతుందన్నారు. తదనంతరం అందరూ ఊరి బడిలోనే పిల్లలను చేర్పించాలంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామానికి చెందిన దేవసాని మోహన్ రెడ్డి మిత్రబృందం కొండపేట గ్రామం నుండి వచ్చే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తామని తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కడప రమణారెడ్డి, డి.ఈశ్వరరెడ్డి, వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామక్రిష్ణారెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ బి.భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు ప్రసాద్,శేఖర్ బాబు, శివారెడ్డి,కిరణ్ కుమార్, గ్రామానికి చెందిన ఉద్యోగులు వెంకటక్రిష్ణారెడ్డి, రమణ తదితర యువకులు, తల్లిదండ్రులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## మండల ఇన్చార్జి తాళ్ళపల్లి మహేశ్వర్ రెడ్డి

చక్రాయపేట మేజర్ న్యూస్ : మండలం పరిది లోని కల్లూరి పల్లి గ్రామంలో వాటర్ స్కీం బోర్ ను ఇంచార్జీ తాళ్ళపల్లి మహేశ్వర్ రెడ్డి సోమవారం స్థానిక ప్రజల సహకా రంతో ప్రారంభించారు ప్రజల దాహార్తి ని తీర్చేందుకు ఎంతో కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు లెక్కల క్రిష్ణారెడ్డిని పరామర్శించారు. అధైర్య పడకండి తప్పకుండా కష్టాల్లో ఉన్న ప్పుడు కచ్చితంగా నాతోపాటు అధిష్టా నం సపోర్ట్‌గా ఉంటుందనీ భరోసా కల్పించారు అనంతరం గ్రామంలో ఉన్న రహదారులు సమస్య సైతం పరిష్కారం చేశారు. నాగుల గుట్టపల్లి లో ప్రకృతి వ్యవసాయంకు సంబంధిం చిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు .ప్రతి ఒక రైతు ప్రకృతి వ్యవ సాయంను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో టీడిపి సీనియర్ నాయకుడు పెద్దమావి రెడ్డి గారి మావి రెడ్డి , యెద్దుల చంద్ర, వెంకట మల్లప నాయుడు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# వైభవంగా త్యాగరాజ స్వామి విగ్రహ ప్రతిష్ట



వేంపల్లె, మేజర్ న్యూస్ : స్థానిక గాండ్ల వీధిలో(ఆర్టీసీ బస్టాండ్ పక్కన) వెలసిన నూతన త్యాగరాజ ఆలయంలో త్యాగరాజ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, విగ్రహ ప్రాణ ప్రతిష్ట, గో దర్శనం, జ్వాలా దర్శనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు త్యాగరాజ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. నాయి బ్రాహ్మణులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు స్థానిక ఉర్దూ షాది ఖానా కళ్యాణమండపంలో గొప్ప నాదస్వర కచేరి ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వెంకటరత్నం, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అనుమానితులు ఎవరైనా ఉంటే సమాచారం ఇవ్వండి

**– ధ్రువపత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**– సీఐ నరసింహులు**

వేంపల్లె, మేజర్ న్యూస్: అనుమానితులు ఎవరైనా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వేంపల్లి, ఆర్కే వ్యాలీ సిఐలు నరసింహులు, ఉలసయ్య లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం తెల్లవారుజామున స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు.వివిధ చోట్ల ఇళ్లలో ముమ్మరంగా తనిఖీలు చేశారు. స్థానిక ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త వ్యక్తులు ఎవరైనా కాలనీకి వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అనుమానితులుగా ఉన్న వారి వివరాలు పోలీసులకు తెలియజేయాలని సూచించారు. వేంపల్లి పరిధిలో వాహనాల తనిఖీ నిర్వహించగా సరైన పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించినట్లు తెలిపారు. వేంపల్లి, వేముల, ఆర్కే వ్యాలీ, చక్రాయపేట ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, రంగారావు, చంద్రశేఖర్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక కేఏపి గ్రామస్థాయి ర్యాలీ




కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండలం పిడుగుపల్లె యూనిట్ పరిధిలోని పెద్దిమారి చెన్నారెడ్డి పల్లె గ్రామాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మ్‌లో భాగంగా 2025–26 సంవత్సరం గాను ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక కే ఏ పి గ్రామస్థాయి ర్యాలీ చేపట్టి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి కాకినాడ జిల్లా నుండి కలసపాడు మండలం పిడుగుపల్లె యూనిట్ కి విచ్చేసిన ఎన్ఎఫ్ఐ కస్తూరి ఏంజిల్ మాట్లాడుతూ రసాయన ఎరువులు పురుగు మందులు వాడటం వల్ల భూమి సారవంతాన్ని కోల్పోయి రైతులకి దిగుబడి తగ్గుతుందని ఈ కెమికల్స్ పంటలకు వాడటం వల్ల మనం తినే ఆహారం కూడా విషంతో కలుషితం అవుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు రసాయన మందులను వదిలిపెట్టి పకృతి వ్యవసాయంపై దృష్టి సాధించాలని ఆమె తెలియజేశారు అనంతరం చెన్నారెడ్డి పల్లె అంగన్వాడి సెంటర్ నందు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు గుడిమె జోజిరావు చల్లగళ్ల రాయలప్ప లను పకృతి వ్యవసాయ సిబ్బందిచే శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి ఎల్‌టు జనార్దన్ రెడ్డి ఐసిఆర్‌పి మధుసూదన్ తిరుపాల్ హజరత్ రెడ్డి లక్ష్మీనారాయణమ్మ రైతులు సూర రామసుబ్బారెడ్డి ఓబులాపురం జయప్రసాద్ ప్రజలు పాల్గొన్నారు

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం 13 మే 2025

# ప్రభుత్వ వైద్యశాలను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలి

## బద్వేల్ బిజెపి నాయకులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్



బద్వేల్ టౌన్ మెజర్ న్యూస్‌బద్వేలు పట్టణంలోని సీమాంక్ ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి పరిచి సూపర్ స్పెషల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నర్సింహారెడ్డి కి బద్వేల్ బిజెపి అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పినట్లు బద్వేలు బస్తీ అవుతుం దని గొప్ప పట్టణం అవుతుందని మేము వింటున్నాం. బద్వేలు రోజురోజుకు అభివృద్ధి చెందుచున్నది చుట్టుపక్కల ప్రజలందరూ గ్రామాలు వదలి పట్టణం చేరుకుంటున్నారు. ప్రధానంగా పేద ప్రజలకు ప్రధానమైన ఆరోగ్య సేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రి 150 పడకలు ఆసుపత్రిగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది, మన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ప్రతి నియోజకవర్గానికి 100నుంచి 150 పడకల హాస్పిటల్స్ మంజూరు చేయాలని ప్రభుత్వం ఆలోచనలో ఉన్నది అని తెలిపారు కావున ఆసుపత్రి అభివృద్ధికి కనీసం 10 ఎకర ముల స్థలం అవసరమని పెద్ద డాక్టర్లు చెబుతున్నారు ప్రస్తుతం సీమాంక్ హాస్పిటల్ పరిధి 7 ఎకరముల 50 సెంట్లు కావున హాస్పిటల్ విస్తీర్ణం పెంచవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు ఉన్న ప్రభుత్వ స్థలంలో కొంతమంది ప్రైవేటు ఆక్రమించుకొని అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు కావున అక్రమ నిర్మాణం వెంటనే అడ్డుకొని ఆస్పత్రి అభివృద్ధికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సీను వనం నరసింహులు దద్దం వెంకటేశ్వర్లు సూర్య పెద్ది సుధాకర్ కుప్పల నరసింహులు శివ శంకర్ రెడ్డి రామకోటి రాజు పెద్దసంఖ్యలో హిందువులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ స్థలాల ఆక్రమణ ఎక్కువ, ప్రజలకు మౌలిక వసతులు తక్కువ : ఏవి.రమణ

మైదుకూరు. మేజర్ న్యూస్ మైదుకూరు పట్టణం 2012వ సంవత్సర గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారి 14వ సంవత్సరం జరుగుతున్న ఇప్పటివరకు మున్సిపాలిటీని పరిపాలించిన, పాలిస్తున్న పాలకుల అధికారుల నిర్లక్ష్యంతో పట్టణం ప్రజలకు ఆక్రమణలు లేని సౌకర్య వంతమైన రోడ్లు, మురికి లేని డ్రైనేజీ, దుమ్ము ధూళి లేని మౌలిక వసతులతో కూడిన అభివృద్ధి చెందలేదని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు. ఈరోజు ఉదయం 11గంటల సమయంలో రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ,మండల సమితి నాయకత్వం కె. రామ్మోహన్, చెక్పోస్ట్. శ్రీనివాసులు, పాములేటి నరసింహ, తలారి సైమన్లతో కలిసి రైతు సేవా సమితి బృందం మైదుకూరు మున్సిపల్ కార్యాలయంలో మైదుకూరు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పై సమస్యలతో పాటు ప్రధాన రోడ్లపై రోడ్డు నుండి డ్రైనేజ్ వరకు ఎవరి ఇష్టానుసారం వారు వ్యాపారనేమ్ బోర్డులు, బండ్లపై వ్యాపారులు రోడ్లను అ క్రమించి ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తున్న ఏ ప్రభుత్వ అధికారి కూడా ఎటువంటి చర్యలు తీసుకు పోగా ఎవరన్నా పౌరులు తమ హక్కులకు భంగం కలిగిస్తున్న ప్రభుత్వ చట్ట విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిని ప్రశ్నిస్తే హక్కుల గురించి మాట్లాడినవారి కే ప్రస్తుత సమాజంలో ఇబ్బంది కలుగుతుందని భయ పడి ఏ పౌరుడు ప్రశ్నించకపోవడంతో పట్టణ ప్రజలకు అన్ని రకాల అసౌకర్యాలు కలుగుతున్నాయని. ఇప్పటికైనా మున్సిపల్ పాలకులు, అధికారులు మైదుకూరు పట్టణ ప్రజలు ఎదుర్కొనుచున్న సమస్యలను పరిష్క రించాలని సమస్యలను రాతపూర్వకంగా తెలియజేసి కమిషనర్‌కి వినతిపత్ర రూపంలో అందజేయడం జరిగిందని ఏవి.రమణ తెలియజేశారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## ప్రభుత్వ తీరు మారకపోతే 15న విద్యా భవన్ ముట్టడి

## డీఈఓ కార్యాలయం వద్ద ధర్నాలో యుటిఎఫ్ నేతల హెచ్చరిక

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఈ సందర్భంగా యుటిఎఫ్ నేతలు బి.లక్ష్మీరాజా, మాదన విజయకుమార్, పాలెం మహేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగిస్తామని కూటమి నేతలు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరించారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను విస్మరించడం తగదన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117 జీవోను రద్దుచేసి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తామని పదేపదే హామీలు గుప్పించిన పాలకులు, జీవోను బేషరతుగా రద్దు చేయకుండా మీనవేషాలు లెక్కిస్తున్నారన్నారు. బదిలీల చట్టాన్ని రూపొందించి ఉపాధ్యాయులకు పారదర్శకంగా బదిలీలు నిర్వహిస్తామని చెప్పిన ప్రభుత్వం, బదిలీల చట్టాన్ని ప్రహసనంగా మార్చి వేసిందని ఆరోపించారు. బదిలీల చట్ట రూపకల్పనకు, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చర్చించడానికి ప్రతి శుక్రవారం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించినప్పటికీ, ఉపాధ్యాయ సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకోకుండా విద్యాశాఖ ఏకపక్ష ధోరణితో వ్యవహరించడం తగదన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలలో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాల్సి ఉందన్నారు. సర్‌ప్లస్ అయిన స్కూల్ అసిస్టెంట్ లను మోడల్ ప్రైమరీ పాఠశాల



ప్రధానోపాధ్యాయులుగా నియమించాలనుకోవడం సరి కాదని, వారి స్థాయిని దిగజార్చడం తగదన్నారు. పాఠశాల సహాయకులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోనే బోధకులుగా నియమించాలన్నారు. ఉన్నత పాఠశాలలో తరగతి రోల్ 45 కు మించినప్పుడు రెండవ సెక్షన్ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సూచనను సైతం పట్టించుకోలేదన్నారు. దివ్యాంగులైన ఉపాధ్యాయులకు కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని, స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్) పోస్టుల్లో గౌరవ హైకోర్టు తీర్పు అమలు చేసిన తర్వాత మిగిలిన పోస్టులలో భాషోపాధ్యాయులు లభ్యం కానప్పుడు అర్హులైన ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, బదిలీల జీవోలు తక్షణమే విడుదల చేసి వేసవి సెలవులలోనే బదిలీలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఈనెల 15వ తేదీన ఛలో విజయ వాడ కార్యక్రమాన్ని చేపట్టి విద్యాభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# పహల్గాం ఉగ్రవాదులను భారత ప్రభుత్వానికి అప్పగించాలి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్ నందు సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ విస్తృత సమావేశం ఎన్.బైర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రదాడిని దేశ ప్రజలందరూ ఖండిస్తున్నారని, ఉగ్రవాదా నికి మతం లేదని, కఠినంగా ఎదుర్కోవాలని, ఉగ్రవాద స్థావరాలు నిర్దిష్ట లక్ష్యంతో పూర్తిగా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సహకారంతో తొలగించాలని ఆయన పిలుపు నిచ్చారు. పహల్గాం దుర్ఘటనను ఆసరా చేసుకుని దేశంలోని మనువాదులు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలు చేస్తున్నారని వాటిని ప్రజలు సమైక్యత, శాంతితో తిప్పి కొట్టాలన్నారు. సరిహద్దుల్లో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కుల గణనకు మార్గదర్శకాలు ప్రకటించకుండా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని దేశ ప్రజల వాస్తవ పరిస్థితి క్షేత్ర స్థాయిలో తెలుసు కోవటానికి అనుగుణంగా మండల కమిషన్ 40సిఫారస్సులు జనగణనలో కులగనన చేసేటప్పుడు ఫార్మెట్లోనూ, మార్గ దర్శక గైడ్ లోను ముద్రించి, ప్రామాణికంగా తీసుకోవాలని వారు కోరారు. కుల గణన మనువాదులు చేసిన ఉపయోగం గానీ, నిష్ప్రయోజనం గాని పెద్దగా ఉండదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్.గౌసియాబేగం, మండల కమిటీ సభ్యులు శ్రీనివాసులు, మేరీ, ఓబులమ్మ, రవి, శాఖ కార్యదర్శి రహమత్, రఫెల్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సమానత్వమే బౌద్ధ మతం సందేశం

## అంబేద్కర్ మిషన్ అధ్యక్షులు రామయ్య



కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వమే బౌద్ధ మత సందేశమని అంబేద్కర్ మిషన్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మొయిల్ల కాలువ రామయ్య అన్నారు. సోమవారం బుద్ధపౌర్ణమి సందర్భంగా ప్రకాష్‌నగర్‌లోని బుద్ధ విహార వద్ద బౌద్ధ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంటరాని తనాన్ని రూపు మాపేం దుకు బుద్ధని శిష్యులు ఆమ్రపాలి, చండాలిక ఎంతో కృషి చేశారని చెప్పారు అందులో ఆమ్రపాలి బౌద్ధ మతాన్ని ఎక్కువ ప్రచారంలోకి తెచ్చారని చెప్పారు. శాంతికి చిహ్నం అశోక చక్రమన్నారు. హీనయాన, మహాయానం నుంచి నవయాన వరకు తెచ్చారని అన్నారు. బుద్ధుని మార్గాన్ని అనుస రించ వలసిన అవసరం ఉందని చెప్పారు నేడు పెహల్గాం నుంచి మొదలైన పాకిస్థాన్, భారత్ యుద్ధం వల్ల అనేక అనర్థాలు జరుగు తున్నాయని, రెండు దేశాల మధ్య శాంతి చర్చలు అవసరమన్నారు. చనిపోయిన వీర జవాన్లకు నివాళులు అర్పించారు. దేశంలో మతం పేరుతో జరుగుతున్న అంతర్గత ఉగ్ర వాదాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్ఎస్ఎస్ లాంటి ఉగ్ర వాద సంస్థల వల్ల దేశానికి ఎలాంటి ప్రయో జనం లేదని చెప్పారు ఈ కార్యక్రమం లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఏపి రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ వైరమేష్ బాబు.జిల్లా కో ఆర్డినేటర్ దర్ని రాజేష్, నేషనల్ హ్యూమన్ రైట్స్ యూత్ కన్వీనర్ వై సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఒప్పంద కార్మికుల సమస్యల పరిష్కరించాలి

## జెన్కో ఎండి కేవీఎన్ చక్రధర్ బాబుకు ఏఐటీయుసి వినతి

యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఏపీజెన్‌కో)లో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్న శివయ్య, ఒప్పంద కార్మికుల కమిటీ ప్రధాన కార్యదర్శి ఎన్.రాము కోరారు సోమవారం విజయవాడ విద్యుత్ సౌధలో విద్యుత్ ఉత్పత్తి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబును కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు చాలీచాలని జీతాలతో కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఉత్పత్తి సంస్థలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులను సంస్థలో విలీనం చేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి నేరుగా జీతాలు చెల్లించాలన్నారు, విద్యార్హత, అనుభవం, నైపుణ్యం కలిగే ఉన్న కార్మి కులందరికీ గ్రేడ్లు మార్పు చేసి వేతనాలు సవరించాలన్నారు ప్రస్తుతం 167 జీవో ప్రకారం వేతనాలు తీసుకుంటున్న కార్మికులందరికీ ఎటువంటి షరతులు లేకుండా 129 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. 2022 పిఆర్సి వేతన బకాయిలు చెల్లించాలని, ఆర్‌టిపిపి నాలుగవ దశలో పనిచేస్తున్న నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ లో పని చేస్తున్న కార్మికుల కు బయోమెట్రిక్ అమలు చేసి 129 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, కోల్ ప్లాంట్లో పనిచేస్తున్న ఆర్టిపిపి నాలుగో దశలో కోల్ ప్లాంట్లో ఎలక్ట్రికల్, కోల్ క్లీనింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. త్వరలోనే ఒప్పంద కార్మిక సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏపి జెన్కో కమిటీ అధ్యక్షులు ఏసోబు, ఆర్టిపిపి ప్రాంతీయ కార్యదర్శి కే ఓబులేసు, ఎన్టీటిపిఎస్ ప్రాంతీయ కార్యదర్శి జాన్ రాజు, ఒప్పంద కార్మికుల కమిటీ సభ్యులు గంగా సురేష్ పాల్గొన్నారు.



# హిందూ కమ్యూనిటీ భవనం కోసం స్థలం కేటాయించండి

### మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ పార్టీలోని సీమం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న కుంట స్థలంలో హిందువుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించాలని హిందూ ధర్మ రక్ష వేదిక ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ నాయకులు రామకోటి రాజు మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఐదు శాతం ఉన్న మైనార్టీల కోసం సుమారు 50 సెంట్లు స్థలాన్ని కేటాయించడం సంతోషమని 80 శాతం ఉన్న హిందువుల కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో హిందూ నాయకులు హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎస్బిఐ బ్యాంక్ ఖాతాదారులకు న్యాయం చేయండి

### ఏపీ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ నాగరాజు

### రైతు సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు వీరనారాయణరెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు ఎస్బిఐ బ్యాంకు ఖాతాదారులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వేదిక రాష్ట్ర కన్వీనర్ నాగరాజు, జిల్లా రైతు సంఘాల సమైక్య అధ్యక్షులు చాగం రెడ్డి వీరనారాయణరెడ్డి  లు పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులోని స్టేట్ బ్యాంకు నందు ఖాతాదారుల సమస్యలపై డిప్యూటీ మేనేజర్ తారకేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో ఖాతాదారులకు 20000 రూపాయలు లోపు బ్యాంకులో జమ చేయాలన్నా, తీసుకోవాలన్న, బ్యాంక్ సిబ్బంది తీసుకోవడం లేదని, బయట ఉన్న ఎస్బిఐ సేవా కేంద్రంలో జమ చేయడం తీసుకోవడం జరుగుతుందని బ్యాంక్ సిబ్బంది తెలుపుతున్నట్లు వారు ఆరోపించారు. అలాగే బంగారు రుణాలు రెండు లక్షల లోపు రైతులకు ఇవ్వలేదని, రైతులకు ఎంతైనా రుణాలు మంజూరు చేయాలని వారు వినతిపత్రంలో కోరారు. ఖాతాదారులే దేవుళ్ళు అని బ్యాంక్ వారు అంటున్నారు, కానీ నిబంధనలు చాలా వరకు తుంగలో తొక్కుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. అనంతరం బ్యాంకు డిప్యూటీ మేనేజర్ తారకేశ్వరి వారిచ్చిన వివరాలు ఉన్నాత స్థాయి అధికారుల మేరకు బ్యాంక్ నియమ నిబంధనల మేరకు మేము పాటిస్తామని. మీరు ఇచ్చిన సమస్యలు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో రైతులు వై.బాలనాగిరెడ్డి, సంజీవ రాయుడు పాల్గొన్నారు

# ఏపి బి.సి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ కొరకు ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ

జమ్మలమడుగు మేజర్ న్యూస్: వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ ,కడప నందు మెగా డి.యస్.సి పరీక్షల కొరుకు ఆన్ లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని వై.యస్.ఆర్ కడప జిల్లా ఆంధ్రప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ సంచాల కులు డా.. రాజ్యలక్ష్మి.డి ప్రకటన ద్వారా తెలియజేశారు. టెట్ (టీచర్ ఎలిజి బిలిటి టెస్ట్)పరీక్షలో అర్హత సాధించిన వారికి కడప జిల్లా వాసులకు మాత్రమే బి.సి ఈ డబ్ల్యూ ఎస్  (ఈబీసీ) యస్.సి యస్.టి కేట గిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి (ఎస్.జి.టీఎస్.ఏ) పరీక్షల కొరకు మార్చి 10వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నాము. మెగా డియస్సి. ఆన్ లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల దృవీకరణ పత్రము,ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ ఓల్డ్ రిమ్స్ గల బి.సి భవన్ రెండవ అంతస్తు. కడప కార్యాలయము నందు మీ దరఖాస్తులు అంద జేయవలెను. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో గాని. ఫోన్ నెం. 9849919221, 9966418572 నందు సంప్రదించగలరు.

# ఏపి ఎన్జీవో కడప నగర నూతన కమిటీ ఎన్నిక



ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు పిలుపు. కడప సిటీ మేజర్ న్యూస్. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కడప నగర నూతన కమిటీ ఆదివారం జిల్లా ఎన్జీవో కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం  ఎన్జీవో కడప నగర కమిటీ కృషి చేయాలని ఆయన తెలిపారు ఇవాళ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఏ సమస్య అయినా నాయకుల దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే ప్రభుత్వం దృష్టికి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించే విధంగా కడప నగర నూతన కమిటీ నాయకులు కృషి చేయాలని ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఎన్జీవో నాయకులు రాజీలేని పోరాటం కొనసాగించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులు కడప నగరంలో జయప్రదంగా నిర్వహించాలని ఆయన కోరారు.కడప సీటీ ఎన్నికలు అధికారిగా  యం. బాలపుల్లయ్య, సహాయ ఎన్నికల అధికారి పోలిరెడ్డి, పరిశీలకులు  డిరవికుమార్ ను నియమించారు , ఎన్నికల అధికారి యం బాల పుల్లయ్య మాట్లాడుతూ కడప సీటీ ఏపీ యన్ జి జి వో అసోసియేషన్ సీటీ యూనిట్ కు 22 పోస్టులకు గాను ఒక్కొక్క నామినేషన్ మత్రమే దాఖలు అయినందువల్ల మొత్తం సంఘసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది.ఈ కార్యక్రమం లో కడప జిల్లా అధ్యక్షులు .బి. శ్రీనివాసులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్,కార్యదర్శి డి.రవికుమార్,పాల్గొన్ని నూతన కార్యవర్గానికి శుభాకా%శీ%క్షలు తెలియజేసారు. అధ్యక్షులు గా కె చిన్నయ్య, కార్యదర్శి పి సైలెశ్వేర్ రెడ్డి సహా అధ్యక్షులు.జె శ్రీనివాసన్, కోశాధికారి ఆర్ వి నాగార్జున రావు మరియు కార్యవర్గ సభ్యులు ఏక గ్రీవం ఎన్నుకున్నారు

# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ ప్రముఖులు




పులివెందుల మేజర్ న్యూస్ వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి మూలంరెడ్డి ధ్రువకుమారరెడ్డి   సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో  కలిసి శ్రీ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలంలోని కళ్లి తాండా గ్రామానికి వెళ్లి దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా  మురళి నాయక్ తండ్రి శ్రీరాం నాయక్, తల్లి జ్యోతిభాయిని ఓదార్చి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మురళి నాయక్ సమాధిని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.  విజయజ్యోతి  మురళి నాయక్ కుటుంబానికి  తన  ఒక నెల పెన్షన్ మొత్తం 50,000 నగదు సహాయాన్ని అందజేశారు.  ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు ఎప్పటికీ మరచి పోలేరని, మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో  , ప్రొద్దుటూరు, కమలాపురం అసెంబ్లీ సమన్వయకర్తలు, ఇర్ఫాన్ భాష ,అశోక్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ డాక్టర్ అన్వర్,  డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా, హరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వాట్సాప్ బాట్ ద్వారా ఎల్ఐసి ప్రీమియం చెల్లింపు

**ఎల్ఐసి కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కే.ఆర్.వి.రవికుమార్**



కడప సిటీ మేజర్ న్యూస్. వాట్సాప్ బాట్ ద్వారా ఎల్ఐసి పాలసీ ప్రీమియం చెల్లింపు సౌకర్యం మే 9 నుండి అందుబాటులోకి వచ్చిందని కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కె.ఆర్.వి. రవికుమార్ తెలిపారు. ఎల్ఐసి సీఈవో సిద్ధార్థ మహంతి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు.  ఇప్పటిదాకా ఎల్ ఐ సి కస్టమర్ పోర్టల్ పై 2 కోట్ల 20 లక్షల మంది తమ  పాలసీలను నమోదు చేసుకున్నారని, రోజు మూడు లక్షల మంది ఆన్లైన్ సేవలు వినియోగించుకుంటున్నారని అన్నారు. ఇప్పుడు ఈ వాట్సప్ బాట్ సౌకర్యం అదనంగా అందుబాటులోకి రావడంతో  పాలసీదారులు ఎల్ఐసి ఆఫీసులకు వెళ్లాల్సిన పని లేకుండా, వారి పాలసీలపై ప్రీమియంలు చెల్లించవచ్చని అన్నారు. 8976862090 వాట్సప్ నంబరుకి హాయ్ అని మెసేజ్ చేస్తే, మన పాలసీ లపై చెల్లించాల్సిన ప్రీమియం వివరాలు తెలుస్తాయని అన్నారు. ఆ తర్వాత వాట్సాప్ బాట్ నుంచే యుపిఐ, నెట్ బ్యాంకింగ్, కార్డ్స్ ద్వారా ప్రీమియం చెల్లింపులు చేయొచ్చని అన్నారు. ఎల్ఐసి కి సంబంధిన మరో 14 సేవలకు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చని, పాలసీదారులను కోరారు.

# ఏపీ జెన్ కో డైరెక్టర్లను కలిసి సమస్యలు విన్నవించిన ఏఐయూటిసి నేతలు



ఎర్రగుంట్ల రూరర్ న్యూస్: ఏపీ జెన్ కో నూతనంగా ఎంపికైన డైరెక్టర్ హెచ్ఆర్ వేములపల్లి ఉషా. సుజయ్ కుమా, డైరెక్టర్ (హైడల్) ,  అశోక్ కుమార్ రెడ్డి డైరెక్టర్ (థర్మల్). చీఫ్ జనరల్ మేనేజర్. గౌరీపతి. చీఫ్ ఇంజనీర్ టి నాగరాజును  విజయవాడలోని విద్యుత్ సౌదాలో ఏఐ టియుసి నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా విద్యుత్ సమస్యలు పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఉద్యోగుల వల్ల సమస్యల పైన వారు విన్నవించారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మిక పలు సమస్యలు దీర్ఘకాలికంగా పరిష్కారం కాలేదని వాటిని పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరినట్లు తెలియజేశారు. ఏపీ జెన్కో నువ్వు తన డైరెక్టర్ లను కలిసిన వారిలో  ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ 64)  రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య, జెన్ కో అధ్యక్షులు యంయోసోబు, ఆర్టీపీపీ ప్రాం తీయ కార్యదర్శి. ఓబులేసు, విటిపి ఎస్ కార్యదర్శి జాన్ రాజు, కాంటాక్ట్ లేబర్ వింగ్ జన్కో కార్యదర్శి ఎన్ రాము, వి గంగాసురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహా స్వామి అనుగ్రహం భారత సైనికులపై ఉండాలి

## 'వేయి నూతుల కోన' పరిసరాలు అద్భుతం : ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేయి నూతుల కోన బ్రహ్మోత్సవాలలో కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఆయన మొదటగా స్వామివారి అనుగ్రహం రేయిం బవళ్లు రాత్రనకా పగలనకా కంటిమీద కునుకే లేకుండా దేశాన్ని కాపాడుతున్న మన భరతమాత ముద్దు బిడ్డలైన భారత సైనికుల పై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఎంతో ప్రాముఖ్యత, విశిష్టత కలిగిన శ్రీ నరసింహ స్వామివారిని దర్శించుకోవ డం అదృష్టంగా భావిస్తున్నానని, ఆలయం ధర్మకర్త అర్చకులతో మాట్లాడి, వారి విజ్ఞప్తులు విని దేవాలయం అభివృద్ధికి తగిన తోడ్పాటు సహకారం అందిస్తానని తెలిపారు.. ఆలయ అర్చకులు మాట్లాడుతూ, స్వామి వారిని మనసా వాచా నమ్మిన భక్తులకు తమ కోర్కెలు ఆ నరసింహస్వామి తీరుస్తాడని నమ్మకం ఉందని, ఒకానొక సందర్భంలో స్వామివారు ఆగ్రహించగా ఆయన ఆగ్రహాన్ని తట్టుకోలేని భక్తులు వేయి నూతల నుండి నీరు తెచ్చి ఆయన ను శాంతింప చేశారని ఆ విధంగా ఇక్కడ ఆయన వేయి నూతల కోన నరసింహ స్వామిగా కొలువై ఉన్నాడని పురాణాలు చెబుతున్నాయని ఎమ్మెల్యే కు తెలపటం విశేషం. ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి వెంట టిడిపి మండల అధ్యక్షుడు ఎస్పిజిఆర్పాల్గొన్నారు.



# కనుల పండుగా స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరు కళ్యాణ మహోత్సవం

## పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం





బద్వేల్ మేజర్ న్యూస్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేర వారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు బ్రహ్మోత్సవాలు పెంచల పౌర్ణమి సందర్భంగా,వేలాది భక్తుల నడుమున స్వామి వారికి తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం వేద పండితులు పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో కనుల పండుగా వైభవంగా నిర్వహించారు. అలాగే స్వామి వారి కళ్యాణ గురించి స్వామి చరిత్ర ఆలయ విశిష్టతను వేద పండితులు భక్తులకు క్లుప్తంగావివరించడం జరిగినది, స్వామివారి కళ్యాణన్ని వేద పండితులు మంత్రోచ్ఛారణల నడుమ భక్తులకు వివరిస్తూ అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణాన్నితిలకించిన భక్తులు మాట్లాడుతూ స్వామివారి కల్యాణంలో పాల్గొనడం ఎంతో సంతోషకరమని, ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని మేము స్వామివారి కల్యాణంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం వలన అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతున్నాయని తెలియజేశారు, అనంతరం వేద పండితులు మాట్లాడుతూ స్వామివారి కళ్యాణం తిలకించటం వలన దంపతుల మధ్య వైరాగ్యం తొలగిపోయి, ఎంతో అన్యోన్యంగాను సుఖ సంతోషంగా ఉంటారని, శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించు కోవడం వలన ఋణ బాధలు,చీడపీడ దోషాలు తొలగిపోతాయని మరి ఎనో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు,కళ్యాణము, అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించిన వారు, గుర్రంపాటి వెంకటసుబ్బారెడ్డి(పుల్లయ్య గారి) ధర్మపత్ని లక్ష్మీదేవి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించే భక్తులకు అన్నప్రసాద పంపిణీకార్యక్రమాన్ని దిగ్విజయంగా భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొ ని స్వామివారిని దర్శించుకున్నారు.

# వైభవంగా అగస్త్యేశ్వర స్వామి రథోత్సవం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణ నడిబొడ్డున సాక్షాత్తు అగస్త్య మహా మునిచే ప్రతిష్ఠితమైన పురాతన, మహిమాన్విత ఆలయమైన అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అంగరంగ వైభవంగా గంగా గౌరీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నుండి మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, బాణ సంచా పేలుళ్లు, ప్రజల ఓం నమః శివాయా మంత్రోచ్ఛారణలు, కాయ కర్పూర నివేదనల మధ్య పట్టణ పురవీధులలో సాగిన రథోత్సవం మధ్యాహ్నం మెయిన్ బజార్ అమ్మవారి శాలకు చేరుకుంది. తిరిగి సాయంత్రం



పురవీధులలో సాగిన రథోత్సవం దేవస్థానం వద్దకు చేరుకుంది.

# వీర జవాన్ మురళి నాయక్ మృతి బాధాకరం

## టిడిపి నేతలు రఘునాథ్ రెడ్డి, రామమునిరెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీసత్యసాయి జిల్లా, కళ్లి తాండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ మృతి బాధాకరమని తెలుగుదేశం పార్టీ నేతలు రఘునాథ్‌రెడ్డి, రామమునిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వీర జవాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారత్ మాతాకు జై, మురళి నాయక్ అమర్ రహై అంటూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ యుక్త వయసు లోనే దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన అగ్ని వీరుడు మురళి నాయక్ సేవలతో భారతావణి పునీతమైందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

## ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలిసిన బీటెక్ రవి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) విజయవాడలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల వివరాలను వివరించారు..ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో పాడా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచి పోయాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు ఇందుకు స్పందించిన నారా లోకేష్ స్పందిస్తూ పులివెందుల నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఆమె ఇచ్చారు. బీటెక్ రవితో పాటు పులివెందుల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# మొలకల పౌర్ణమి వేడుకల్లో అవినాష్ రెడ్డి



సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండలంలోని బలపనూరు గ్రామం మఠంలో ఏర్పాటు చేసిన మొలకల పౌర్ణమి ప్రత్యేక పూజలు కడప ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు ఈ వేడుకలు ప్రతి ఏటా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురువు వెంకటప్ప వంశీకులు ఆనవాయితీ ప్రకారంగా గ్రామ సుభిక్ష కోసం వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు ప్రతిఏటా నిర్వహించే వేడుకలను ఈ ఏడాది నిర్వహించడంతో ఎంపీ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి వైసీపీ నాయకులు వెలుగోటి చంద్రశేఖర్ రెడ్డి బాబు రెడ్డి చలమారెడ్డి మరియు పాలూరు వంశీకులు పాల్గొన్నారు

# బుద్ధుని బోధనలను పాఠ్యపుస్తకాలలో తప్పనిసరి చేయాలి

## ఇంటాక్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కె.చిన్నపరెడ్డి

కడప సిటీ మేజర్ న్యూస్ బుద్ధిష్ట్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో కడప ఓల్డ్ రిమ్స్‌లో బుద్ధ వనంలో బుద్ధ పౌర్ణమి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుజ్జి కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు పిల్లా విజయ కుమారస్వామి రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ బుద్ధిష్టు కల్చరల్ సొసైటీ ప్రతి ఏటా బుద్ధ పౌర్ణమి వేడుకలను వివిధ ప్రదేశాలలో నిర్వహిస్తోందని అన్నారు. బౌద్ధం గురించి ఒక్క మాటలో చెప్పాలి అంటే అది సమతా మమతలను చెబుతుందన్నారు. నేడు సమాజంలో కులవిద్వేషాలు మతవిద్వేషాలు కొంతమంది అదే పనిగా పెంచి పోషిస్తున్నారని వాటి స్థానంలో మనుషుల మధ్య మమతాను రాగాలు పెరగాలని అందువల్లనే బౌద్ధం అవసరం అని అన్నారు. సమాజంలో అసమానతలు కుల వ్యత్యాసాలు ఉండడం వలన సమతా భావం కొరవడుతోందని అందువల్ల బౌద్ధం అవసరం అవుతుందని అన్నారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం వంటి అంశాలు, మనిషిని మనిషిగా చూడడం, కుల మత లింగ వివక్షత లేకుండా ఉండడం మొదలైన అంశాలు బౌద్ధంలో ఉన్నాయి. అందువల్లనే అంబేద్కర్ బౌద్ధాన్ని అధ్యయనం చేసి బౌద్ధంలో ఉన్న అనేక విషయాలను రాజ్యాంగం లోకి తీసుకొచ్చారని అన్నారు. బుద్ధ జయింతి మహోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇంటాక్




జాతీయ కౌన్సిల్ మెంబర్ లయన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో బౌద్ధం చాలాకాలం విరాజిల్లుందని అది చరిత్రలో చెరగని సత్యం అని అన్నారు. బుద్ధిష్టు కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి లెనిన్ ప్రసాద్ డాక్టర్ భాస్కర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి డాక్టర్ రామ్ గోపాల్ డాక్టర్ నిర్మల ప్రముఖ రచయిత మహమూద్, సిపిఎం నాయకులు చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు దస్తగిరి సిఐటియు నాయకులు శ్రీనివాసరెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డా. శ్రీనివాసులు, శివారెడ్డి, గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు శివరాం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆడుకోనిద్దాం - శారీరక, మానసిక ధృడత్వానికి సహకరిద్దాం

## బాల్యం, యవ్వనంలో క్రీడలు తప్పనిసరి - క్రీడలతో బహుళ ప్రయోజనాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** చిన్నారులను ఆరు బయట ఆడుకోనిద్దాం.. వారి శారీరక, మానసిక ధృడత్వానికి సహకరిద్దాం... బాల్యం, యవ్వనంలో క్రీడలు తప్పనిసరి... క్రీడలతో బహుళ ప్రయోజనాలు అంటున్నారు నిపుణులు. మరి దాని వెనుక ఆంతర్యం గమనిద్దామా... ప్రస్తుతం ఎక్కడ చిన్నారులను చూసిన చేతిలో మొబైల్ ఫోన్... సోషల్ మీడియా లేదా మొబైల్ గేమింగ్ అవే కనిపిస్తాయి. దీని వలన వారి కంటి చూపుకు ప్రమాదం. కానీ వారు మారం చేస్తారని తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు. కానీ గతంలో చిన్నారులు ఆరుబయట వర్షాకాలం, శీతాకాలంలో ఎన్నో రకాల ఆటలు, వేసవి కాలంలో కూడా ఉదయం, సాయంత్రం ఎన్నో రకాల ఆటలు ఆడేవారు. ఇలా ఆడటం వలన ప్రయోజనాలు వున్నాయి. చిన్నారులకు క్రీడలు అనేవి అనేక రకాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. అవి వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాలను మెరుగుపరుస్తాయి, సామాజిక నైపుణ్యాలను పెంపొందిస్తాయి, మరియు వారి వ్యక్తిత్వాలను అభివృద్ధి చేస్తాయి. క్రీడలు ఆడటం ద్వారా పిల్లలు ఆరోగ్యకరమైన శారీరక స్థితిని కలిగి ఉంటారు, సహకార భావను కలిగి ఉంటారు మరియు ఆత్మవిశ్వాసం పొందుతారు.

**శారీరక ప్రయోజనాలు:**

**శారీరక దృఢత్వం:**

క్రీడలు ఆడటం ద్వారా పిల్లల కండరాలు మరియు ఎముకలు బలంగా మారుతాయి.

**ఊబకాయం నివారణ:**

క్రీడలు ఆడటం ద్వారా ఊబకాయం వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

**శక్తి మరియు ఫిట్‌నెస్:**

క్రీడలు ఆడటం ద్వారా పిల్లల శక్తి స్థాయిలు పెరుగుతాయి మరియు వారు మరింత ఫిట్‌గా ఉంటారు.

**రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ నియంత్రణ:**

క్రీడలు ఆడటం ద్వారా పిల్లల్లో రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.

**మానసిక మరియు భావోద్వేగ ప్రయోజనాలు:**

**ఆత్మవిశ్వాసం:**

క్రీడలు ఆడటం ద్వారా పిల్లలు తమపై నమ్మకం పెంచుకుంటారు.

**సహకార నైపుణ్యాలు:**

క్రీడలు ఆడటం ద్వారా పిల్లలు సహకరించుకోవడం మరియు జట్టుగా పని చేయడం నేర్చుకుంటారు.

**ఒత్తిడి మరియు నిరాశను తగ్గించడం:**



క్రీడలు ఆడటం ద్వారా పిల్లలు ఒత్తిడి మరియు నిరాశను తగ్గించుకోవచ్చు.

**సహనం మరియు ఓర్పు:**

క్రీడలు ఆడటం ద్వారా పిల్లలు ఓటమిని అంగీకరించడం మరియు సహనంతో ఉండడం నేర్చుకుంటారు.

**సామాజిక నైపుణ్యాలు:**

క్రీడలు ఆడటం ద్వారా పిల్లలు స్నేహితులను సంపాదించడం మరియు సామాజికంగా ఎలా ఉండాలో నేర్చుకుంటారు.

**అభివృద్ధి మరియు వ్యక్తిత్వ నిర్మాణంలో క్రీడల పాత్ర:**

**నాయకత్వ లక్షణాలు:**

క్రీడలు ఆడటం ద్వారా పిల్లలు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకుంటారు.

**స్నేహపూర్వక పోటీ:**

క్రీడలు పిల్లల్లో ఆరోగ్యకరమైన పోటీ భావను పెంపొందిస్తాయి.

**క్రమశిక్షణ:**

క్రీడలు ఆడటం ద్వారా పిల్లలు క్రమశిక్షణను నేర్చుకుంటారు.

**పట్టుదల:**

క్రీడలు ఆడటం ద్వారా పిల్లలు పట్టుదల మరియు నిశ్చయం కలిగి ఉంటారు.

చివరగా, క్రీడలు పిల్లల శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి చాలా అవసరం. వారు క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన నైపుణ్యాలను మరియు లక్షణాలను నేర్చుకుంటారు. కావున చిన్నారులను ఆడుకోనిద్దాం... కానీ మొబైల్ తో కాదు...

## ఈనెల 14వ తేదీన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**ఎర్రగుంట్ల రూరల్ మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం ఈనెల 14వ తేదీన మున్సిపల్ భవనం నందు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శేషఫణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజెండాను కౌన్సిల్ ఆమోదం తెలపడానికి వారి ముందు పెడుతున్నామన్నారు. ఈ సమావేశానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డిలు పాల్గొంటారని, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తప్పక హాజఉ కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## వెలిదండ్ల, గురుజాల, సింహాద్రిపురం, బిధనం చెర్లగ్రామాలలో ఘనంగా మొలకల పౌర్ణమి వేడుకలు



సింహాద్రిపురం,మేజర్‌న్యూస్: సింహాద్రిపురం మండలం లోని వెలిదండ్ల, బిధునంచర్ల, సింహాద్రిపురం, గురుజాల గ్రామంలో సోమవారం మొలకల పౌర్ణమి వేడుకలను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా వైశాఖ శుద్ధభి పౌర్ణమి రోజున ఈ వేడుకలు జరుపుకోవడం ఆనవైతిగా వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి తొమ్మిది రకాల ధాన్యాలను సేకరించి కుంపట్లలో వేసి 11 రోజుల పాటు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మొలకల కుంపట్లను తలపై పెట్టుకుని, కోలాటం వేస్తూ గ్రామాలలోని దేవాలయాల వద్ద ఈ మొలకల కుంపట్లను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడ స్వామి ఆశీస్సులు తీసుకొని ప్రసాదం పంపిణీ చేశారు. వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగా పండాలని ప్రతి ఏటా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మొలకలలలో ఖనిజాలు, ప్రోటీన్లు విటమిన్లు సమృద్ధి ఉండి ఇవి ఆరోగ్యకరమైనవిగా గుర్తించబడ్డాయి. వీటిని మొలకల పౌర్ణమి రోజు ప్రత్యేకంగా తయారు చేసి తినడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు.

## డా. పసుపు లేటి హరి ప్రసాద్‌కు చైర్మన్ పదవి

### హర్షం వ్యక్తంచేసిన డా.దాసరి రవిశంకర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ నాయకులు డా.పసుపు లేటి హరిప్రసాద్ ఏపి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియ మితులైనందుకు ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా..దాస రి రవిశంకర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వం మరో విడత నామినేటెడ్ పదవుల కు సంబంధించి 22 కార్పొరేషన్ సంస్థలకు చైర్మన్ల నియామకం చేపట్టిందని ఇందులో భాగంగా టిడిపికి 16, జనసేన పార్టీకి 3, బిజెపికి 1, అమరావతి జేఏసీ కి 2 కేటాయించా రని తెలిపారు.వీటిలో ఏపి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా డా.. పసుపు లేటి హరి ప్రసాద్ నియమితులైనందుకు. డా.దాసరి రవిశంకర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హరి ప్రసాద్ జన సేన పార్టీకి విధే యుడుగా ఉంటూ పార్టీకి చేసిన సేవలను పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుర్తించి హరిప్రసాద్ కు చైర్మన్ పదవి ఇచ్చినందుకు పవన్ కళ్యాణ్‌కు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి రవి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఓ




**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలంలోని వి.కొత్తపల్లిలో సోమవారం ఉదయం ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రాధ కృష్ణవేణి ఆకస్మిక తనిఖీ చేశారు.ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీలు చేసిన పనులకు సంబంధించిన కొలతలను పరిశీలించారు. ఎంపీడీవో రాధ కృష్ణవేణి మాట్లాడుతూ ఎండాకాలం కావున ఉపాధి హామీ కూలీలు ఉదయం తొందరగా రావాలని, ఎండలు ముదురుతున్న కొద్ది పనుల వద్ద జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అలాగే పని ప్రదేశంలో నీటి సౌకర్యం కూడా కల్పించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈ సి మధు, టిఏలు పాల్గొన్నారు.

## వేముల మండలంలో విదేశీయులను ఆకట్టు కున్న మొలకపున్నమి




**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని దుర్గన్న గారి పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానములో పంటలను సాగు చేస్తున్న మహిళా రైతులు అనుసరిస్తున్న పద్ధతులను సందర్శించడానికి విచ్చేసిన జర్మనీ దేశీయులు జూలీ తుమ్లక్, తిమ్ ఎక్కుమ్యాన్, డా,చంద్రశేఖర్ బి రాడార్ విదేశీయులకు సర్పంచ్ మూలి చెన్నారెడ్డి ఆద్వర్యంలో సోమవారం ఘన స్వాగతం ను పలికారు.మహిళలు విదేశీయులకు మన భూ భాగం లో ప్రకృతి పరంగా పూసిన పువ్వులతో అల్లిన పూల కుచంతో ఆహ్వానించి భారతీయ సంస్కృతితో హారతి ఇచ్చి కోలాటం కళా నృత్యంతో స్వాగతించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానములో ఘనజీవామృతం, జీవామృతం తయారు చేయు విధానము,ఖాళీగా ఉన్న బీడు భూముల్లో (పిఎండిఎస్) నవధాన్యాల పద్ధతి 25 రకాల విత్తనాలను విత్తన గుళికలు తయారుచేసి విత్తించడం జరిగింది. భారతీయ సంస్కృతి లో, వ్యవసాయం లో రైతులు నిర్వహించే మొలకల పున్నం పండుగ ప్రాముఖ్యత ను మహిళా రైతులు వివరించారు, మొలకల నవధాన్యాలను చూసి తిలకించడం జరిగింది. పండగ విశిష్టత 365 రోజులు భూమిని పచ్చగా కప్పి ఉండాలని మలకల పున్నం ఘనంగా నవధాన్య సాగుతూ ప్రారంభిస్తున్నారు.365 రోజులు పంటలు బాగా రావాలని ఈ పండగ జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి,అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ప్రభాకర్ రెడ్డి, డీపీఎం ప్రవీణ్ కుమార్, అడిషనల్ డీపీఎం వసంత కుమారి,అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు,డా సందీప్, సోహెల్, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ నాగేశ్వరి గ్రామ సర్పంచ్, ఉత్తమ రైతులు మండల వెలుగు సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## లింగాల మండలంలో రైస్ కార్డు సేవల ప్రారంభం

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలం వ్యాప్తంగా అన్ని సచివాలయాలలో ప్రజలు ఎప్పుడెప్పుడ అని ఎదురు చూస్తూ వున్న రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలయ్యిందనీ తహశీల్దార్ ఈశ్వరయ్య తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైస్ కార్డులకు సంబంధించిన ఏడు కీలక సేవలను గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సేవలు ప్రజలకు సులభంగా, వేగవంతంగా అందుబాటులో ఉండేలా రూపొందించబడ్డాయని ఆయన తెలిపారు.

**అందుబాటులో ఉన్న సేవల వివరాలు ఇలా:**

కొత్త రైస్ కార్డు జారీ, రైస్ కార్డులో కుటుంబ సభ్యులను చేర్చడం, రైస్ కార్డు విభజన (వివాహం అయినవారిని తొలగించి, వేరే కార్డులో చేర్చడం), రైస్ కార్డు నుండి కుటుంబ సభ్యులను తొలగించడం, రైస్ కార్డులను ప్రభుత్వానికి తిరిగి అప్పగించడం, రైస్ కార్డులో చిరునామా మార్పు, రైస్ కార్డులో తప్పుగా నమోదైన ఆధార్ నంబర్ సవరణ, ఈ సేవలను పొందేందుకు లింగాల మండల ప్రజలు తమ గ్రామ సచివాలయంలో సంబంధిత పత్రాలతో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు. ఈ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా అందించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కాలేజీ నూతన భవన నిర్మాణం భూమి పూజ



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని యాదవ నగర్ సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు జూనియర్ కాలేజీ నూతన భవన నిర్మాణం కొరకై సోమవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కస్తూరిబా బాలికల జూనియర్ కాలేజీ నూతన నిర్మాణ కు కోటి 32 లక్షలు నిధులు మంజూరు అయినట్టు తెలియజేశారు. ఈ అమౌంట్ ద్వారా రెండు క్లాస్ రూములు రెండు డార్మెంట్లు ల్యాబ్ మొదటి రెండవ సంవత్సర విద్యార్థినులకు 360 మందికి చదువుకునే అందుకు వీలుగా ఉంటుందని ఆయన అన్నారు . ఆడపిల్లలకు చదివే ముఖ్యమని చదివే ఆస్తిని ఆయన అన్నారు. అలాగే మండలంలో ఎస్సీలకు గురుకుల పాఠశాల, నవోదయం స్కూల్ కొరకు స్థలం సేకరణ నిర్వహించడం జరిగింది.అలాగే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో కళ్యాణ మండపం తదితర అభివృద్ధి పనులు జరిగాయని. ఇంకా మెరుగైన పనులకు కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందన్నారు. నా సొంత మండలం అభివృద్ధి బాటలో నడవాలని నా ఆకాంక్ష అన్నారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ అనూష తన తోటి సిబ్బందితో కలిసి కస్తూర్బా పాఠశాలకు ఆవరణలో విద్యుత్ దీపాలు, సీసీ రోడ్స్, మినరల్ వాటర్, సిబ్బంది కొరతను ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి అప్పుడే అధికారులకు ఫోన్లో చేసి త్వరగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి,పి ఓ నిత్యానంద రాజు , డి ఈ గురువి రెడ్డి , ఏ.ఈ ప్రసాద్, మైదుకూరు మార్కెట్ చైర్మన్ ఏపీ రవీంద్ర, మండల తెలుగుదేశం ,నాయకులు ఎస్సార్ శ్రీనివాస రెడ్డి, పుట్ట ప్రభాకర్ యాదవ్ ,కానాల మల్లికార్జున రెడ్డి, సాంబశివరెడ్డి, పూజ శివయ్య యాదవ్, మేకల సుధాకర్, బోల శీను, నరసింహ గౌడ్, నాగయ్య యాదవ్,

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పాలకొండు రాజశేఖర్ రెడ్డి దంపతుల విశేష పూజలు





**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ ఎస్ వెంకటాపురం మెయిన్ రోడ్ దగ్గర నూతనంగా నిర్మించబడిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం నుండి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా సోమవారం నుండి ప్రారంభమై త్రయాహినిక ,శైవ,శాక్తేయ,స్మార్త, వైష్ణవ, వైదిక ఆగమ దీక్షా పురస్పరం గా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ధ్వజ శిఖర కలశ నూతన విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవాలు బుధవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు విగ్రహ ప్రతిష్టకు ప్రత్యేక పూజలు అభిషేకాలు, అర్చనలు దీపారాధనలు వైభవోపేతంగా వేదమంత్రోచ్చారణల మధ్య వేద పండితులతో నిర్వహించారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి దంపతులు పాల్గొని విశేష పూజలు చేశారు సోమవారం ఉదయం తొమ్మిది గంటల నుండి ఒంటిగంట వరకు గంగాయనం గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనము పంచగవ్యప్రాసనము రక్షాబంధనము మాతృక పూజ రుతిగ్వరణము, యాగశాల ప్రవేశము రక్షోగ్నం కలశ స్థాపనం నవగ్రహ వాస్తు సర్వతో భద్రాద్రి మండల ఆరాధన ఆవాహనలు జప పారాయణ అభిషేకాలు అర్చనలు మంగళహారతి స్వామి వారికి నిర్వహించారు సాయంత్రం ఐదు గంటల నుండి మచ్చం గ్రహణం అంకురారోపణం అగ్ని ప్రతిష్ట దీక్షా హెూమం జలాధివాసం, అనంతరం అర్చన మంగళహారతినీ వేద పండితులు స్వామి వారికి నిర్వహించారు మండలంలోని పలు గ్రామాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు మండలంలో ఎక్కడా లేని విధంగా అధునాతనంగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి గుడిని నిర్మించడంతో మండలంలోనీ ప్రజలు, స్వామివారి భక్తులు భారీ ఎత్తున పాల్గొంటున్నారు చలువపందిల్లు, విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించి దారి పొడవునా టెంట్ వేసి భక్తులకు ఏమాత్రం కూడా ఇబ్బందిగా కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు జాగ్రత్తలు చేపట్టారు అనంతరం మధ్యాహ్నం స్వామి వారి సేవలో పాల్గొన్న దాదాపు 3,000 మంది భక్తులు ప్రజలకు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి అన్న ప్రసాద వితరణ చేశారు మంగళవారం రాత్రి స్వామి వారి గ్రామోత్సవం ఉంటుందని స్వామి వారి భక్తులందరూ పాల్గొనాలని కోరారు అనంతరం రాత్రి 8 గంటలకు పండరి భజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు మూడు రోజులు పాటు కూడా మధ్యాహ్నం, రాత్రి రెండు పూటలా కూడా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహిస్తూ ప్రజలకు భక్తులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను పాలకొండు రాజశేఖర్ రెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి తదితరులు పర్యవేక్షిస్తున్నారు

# ఘనంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు



**అట్లూరు, మేజర్‌న్యూస్:**అహింస పరమో ధర్మః అంటూ అహింసా మార్గాన్ని లోకమంతా ప్రచారం చేసిన గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా సోమవారం బుద్ధ పౌర్ణమిని అట్లూరు క్రాస్ రోడ్ లోని అడివయ్య స్వామి మఠం దగ్గర బుద్ధ పౌర్ణమి వేడుకలను కడప జిల్లా జాతీయ బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం అడవి స్వామి సమాధికి పూలమాలలు వేసి స్వీట్లు పండ్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమ బుద్ధుని గురించి ఆయన విశిష్టత గొప్పదనం గురించి తెలియజేశారు

# కశ్యపానందుడిపై... ఆదిదేవుడు

## బ్రహ్మోత్సవాలలో వైభవంగా గరుడ సేవ



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టమైన గరుడ సేవను తిలకించేందుకు వచ్చిన భక్తులతో సోమవారం అర్ధరాత్రి వెల్లాల పుణ్యక్షేత్రం జనసంద్రమైంది శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు మేళతాళాలు భక్తుల గోవింద నామ స్మరణతో స్వామివారి గరుడ సేవ అంగరంగ వైభవంగా సాగింది ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు స్వామివారి గరుడవాహన సేవ ఆలయ మాడవీధుల్లో కొనసాగింది స్వామివారిని తన భుజస్కందాలపై మోస్తూ విహరించే భగదృష్టుడైన గరుడుని దర్శిస్తే సర్వ పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం అందుకే బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రధానమైన గరుడ సేవకు భక్తులు తరలి వస్తారు బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజు స్వామివారి ఉదయం పల్లకి సేవ రాత్రి గరుడ సేవ నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారి గరుడ సేవలో పాల్గొన్నారు స్వామివారి గరుడ సేవలో భాగంగా బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలను అందజేశారు ఈ వేడుక అత్యంత వైభవంగా జరిగింది గోపాయ పల్లె గ్రామం నుండి తప్పెట్లు మేళ తాళాలు పెద్ద ఎత్తున బాణాసంచ పేలుస్తూ స్వామివారికి సాంప్రదాయంగా వస్త్రాలు పూలదండలు తీసుకొని వచ్చారు వీరికి దేవస్థానం అర్చకులు ఘనస్వాగతం పలికారు ఇక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏ రాత్రి గరుడ సేవను పురస్కరించుకొని ప్రొద్దుటూరు శ్రీ నటరాజ కళాక్షేత్రం వారిచే సాంస్కృతిక నృత్య ప్రదర్శన నిర్వహించారు ఈ గరుడ సేవ ఉత్సవంలో ఆలయ ఈవో కె.వి రమణ సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన దేవదేవుడు



**జమ్మలమడుగు,మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ నారాపుర వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి హంసవాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 8 గంటలకు తెల్సిన వివరాల మేరకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా స్వామివారికి పూజలు నిర్వహించి హంసవాహనం పై పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు.శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయమంతా విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన రూరల్ ఎస్.ఐ. రమణా రెడ్డి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం వోనిపెంట గ్రామంలో గ్రామసభ నిర్వహించి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించి గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే ముందస్తుగా పోలీసుల దృష్టికి తీసుకు రావాలని గొడవలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె. రమణా రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎస్ ఐ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

# పుష్పగిరి గిరి ప్రదక్షణకు తరలివచ్చిన భక్తులు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** రెండవ దక్షిణ కాశి పుష్పగిరి పుణ్యక్షే త్రంలో సోమవారం గిరిప్రదక్షిణకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు పౌర్ణమి సందర్భంగా స్వామివారిద్ధి పరీక్షల్లో పాల్గొన్నారు శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వాములకుప్రత్యేక పూజలు నిర్వహించారు జిల్లా నలుమూలల నుంచే కాకుండా విజయవాడ నెల్లూరు గుంటూరు బాపట్ల తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో గిరిప్రదక్షన్లో పాల్గొన్నారు పుష్పగిరి తీర్థ చరిత్ర ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సట్టి భారవి ఆధ్వర్యంలో మెరుగైన వసతులు భక్తులకు కల్పించారు..